ప్రజాశక్తి

సోమవారం 23 అక్టోబర్ 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

బదిలీల కలకలం

- డిప్యూటీ కలెక్టర్లకు స్థానచలనం
- డ్వామా పీడీగా ప్రభాకర్
- జెడ్‌పి సిఇఒగా వసంతరాయుడు
- మెప్మా పీడీగా వెంకటేశ్వర్లు
- పలు శాఖలకు కొత్త అధికారులు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

ఉమ్మడి గుంటూరు జిల్లాలో పలువురు డిప్యూటీ కలెక్టర్లు ఆదివారం బదిలీ అయ్యారు. జిల్లాలో వివిధ శాఖలకు జిల్లా స్థాయి అధికారులుగా పలువురు డిప్యూటీ కలెక్లర్లు రానున్నారు. సార్వత్రిక ఎన్నికలకు కొంత సమయం ఉన్నా ప్రస్తుతం ఓటర్ల జాబితాలల్లో సవరణలు, మార్పులు, చేర్పుల ప్రక్రియ జరుగుతున్న నేపథ్యంలో బదిలీలు జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఎన్నికల రిటర్నింగ్ అధికారులుగా ప్రతిపాదించిన వారే ఎక్కువగా బదిలీ అయ్యారు.

అంతేగాక ప్రస్తుతం ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పర్యవేక్షిస్తున్న వారూ బదిలీ అయ్యారు. త్వరలో ముసాయిదా జాబితాలను ప్రచురించనున్న నేపథ్యంలో ఎక్కువ మంది అధికారులను బదిలీ చేశారు. ఇతర జిల్లాల వారిని జిల్లాకు పంపారు. వీరంతా రెవెన్యూ శాఖలో డిప్యూటీ కలెక్టర్లుగా వేర్వేరు ప్రాంతాల్లో పనిచేస్తూ ఇక్కడకు రానున్నారు. ఇక్కడ పనిచేస్తున్న వారు ఇతర ప్రాంతాలకు బదిలీ అయ్యారు. ఈ మేరకు ఆదివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ విభాగంలో ఉన్న బి.పెంచల ప్రభాకర్ జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) పీడీగా నియమించారు. అమలాపురం ఆర్‌డివో ఎన్‌విబిఎస్ వసంతరాయుడును జిల్లా పరిషత్ సిఈవోగా నియమితులయ్యారు. ఇప్పటి వరకు డిప్యూటీ సిఈవో మోహనరావు ఇన్‌ఛార్జి సిఈవోగా వ్యవహరిస్తున్నారు. మునిసిపల్ పరిపాలన శాఖలో పనిచేస్తున్న కె.వెంకటేశ్వర్లును మెప్మా పీడీగా, గుంటూరు ఆర్‌డివో ప్రభాకర్‌రెడ్డిని గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారిగా గుంటూరుకు బదిలీ చేశారు. కనిగిరి ఆర్‌డివో టి.అజయ్‌కుమార్‌ను పల్నాడు జిల్లా కోనేరు రంగారావు కమిటీ సిఫార్సుల అమలు విభాగానికి బదిలీ చేశారు. విద్యుత్ శాఖలో పనిచేస్తున్న డిప్యూటీ కలెక్టర్ వల్లభనేని శ్రీనివాస్ పులిచింతల స్పెషల్ కలెక్టర్‌గా నియమితులయ్యారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్ విభాగంలో ఉన్న ఎ.లక్ష్మీకుమారి చిన్ననీటి పారుదల ప్రాజెక్టు అధికారిగా నియమితులయ్యారు. రేపల్లె ఆర్‌డివో జె.పార్థసారథి కృష్ణా జిల్లాలో కోనేరు రంగారావు కమిటీ సిఫార్సుల అమలు విభాగానికి బదిలీ అయ్యారు. గురజాల ఆర్‌డివో అద్దయ్యను జంగారెడ్డిగూడెం ఆర్‌డివోగా బదిలీ చేశారు.

నాలుగు రోజుల క్రితం గుంటూరు, గురజాల ఆర్‌డివోలుగా ఎం.శ్రీకర్‌ను కె.వి.రమాకాంత్ రెడ్డిని నియమించారు. ఆ రోజున గుంటూరు ఆర్‌డివో ప్రభాకర్ రెడ్డి, గురజాల ఆర్‌డివో అద్దయ్యకు పోస్టింగ్‌లు ఇవ్వలేదు. వారికి తాజా బదిలీల్లో పోస్టింగ్‌లు ఇచ్చారు. ఇటీవల మున్సిపల్ కార్పొరేషన్‌లో అదనపు కమిషనర్ పెద్ది రోజా కృష్ణా జిల్లా డిఆర్‌వోగా నియమితులయ్యారు. ఓటర్ల జాబితాలకు సంబంధించిన బాధ్యతల్లో ఉన్న వారిని ఇప్పటికే ఎక్కువ మందిని బదిలీ చేశారు.

నర్తనశాల నాటకంలో సన్నివేశం

ఆకట్టుకుంటున్న పద్య నాటక ప్రదర్శనలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఎఆర్ కృష్ణ, బుర్రా సుబ్రహ్మణ్య శాస్త్రి జాతీయస్థాయి రంగస్థల పురస్కారం పేరుతో కొత్తపేట రామకృష్ణకవి కళాక్షేత్రంలో జరుగుతున్న పద్యనాటిక పోటీలు ఆదివారం 3వ రోజుకు చేరుకున్నాయి. వీణ అవార్డ్స్ 2023 పేరుతో కళల కానాచి తెనాలి, వేద గంగోత్రి ఫౌండేషన్ విజయవాడ సంయుక్తంగా ఈ పోటీలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. సినీ దర్శకులు బుర్రా సాయి మాధవ్ సారథ్యంలో నిర్వహిస్తున్న పద్యనాటిక పోటీలు ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతున్నాయి. అక్టోబర్ 24 వరకూ ప్రదర్శనలు ఉంటాయని నిర్వహకులు తెలిపారు. ప్రదర్శనలో భాగంగా ఆదివారం టిబిఆర్ ఆర్ట్స్ థియేటర్ హైదరాబాద్ వారి 'స్వామి అయ్యప్ప' (పద్య నాటకం), కుమార రామ భీమేశ్వర నాట్యమండలి కాకినాడ వారి 'నర్తనశాల' (పద్య నాటకం), అభినయ ఆర్ట్స్ గుంటూరు వారి 'ఆంధ్రప్రస్థం' (సాంఘిక నాటకం), సిరిమువ్వ కల్చరల్స్ హైదరాబాద్ వారి 'మాట్లాడుకుందాం' సాంఘిక నాటకాలను ప్రదర్శించారు.

రైతు వద్ద దారిదోపిడి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

పొలానికి వెళ్తున్న వృద్ధ రైతు వద్ద దుండగులు దారి దోపిడీకి పాల్పడిన ఘటన మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని పెదవడ్లపూడిలో ఆదివారం చోటుచేసుకుంది. రూరల్ ఎస్ఐ క్రాంతికిరణ్ వివరాల మేరకు... పెదవడ్లపూడికి చెందిన రైతు ముసునూరి సాంబశివరావు ఆదివారం తన పొలంలో పురుగుల మందు పిచికారి చేసేందుకు ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు. మార్గ మధ్యలో ఇద్దరు గుర్తు తెలియని దుండగులు రైతును మరో ద్విచక్ర వాహనంపై వెంబడించారు. కొద్దిదూరం వెళ్లాక వారు సాంబశివరావును అటకాయించి దౌర్జన్యం చేశారు. అతని జేబులోని రూ.50 వేలను లాక్కొని పరారయ్యారు. దీంతో బాధితుడు రూరల్ పోలీస్‌స్టేషన్ వెళ్లి ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కనీస వేతనాల అమలుకు చర్యలు

- అసంఘటిత రంగ కార్మికుల గుర్తింపు
- ఈ-శ్రమ పోర్టల్‌లో 17 లక్షల మంది నమోదు
- ప్రజాశక్తితో కార్మికశాఖ జాయింట్ కమిషనర్ శ్రీనివాస్‌కుమార్

8లో

సందర్శకుల రద్దీ

బస్సు తాళాలను దుర్గగుడి చైర్మన్, ఇఓకు అందజేస్తున్న కెనరా బ్యాంక్ సర్కిల్ మేనేజర్ రవి వర్మ

దుర్గగుడికి బస్సు వితరణ

ప్రజాశక్తి - విజయవాడ వన్‌టౌన్ : కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్)లో భాగంగా ఆదివారం కెనరా బ్యాంక్ యాజమాన్యం దుర్గాష్టమి రోజున యాత్రికులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు వీలుగా రూ.24 లక్షల విలువ గల నూతన బస్సును శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానానికి అందజేశారు. కెనరా బ్యాంకు సర్కిల్ జనరల్ మేనేజర్ పి.రవి.వర్మ, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు చేతుల మీదుగా దుర్గగుడి ఈవో కేఎస్ రామారావుకి బస్సు అందజేశారు. భవానీ ఘాట్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు, దుర్గగుడి పాలకమండలి చైర్మన్ కర్నాటి రాంబాబు, బ్యాంకు ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు, శాసనసభ్యులు శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల ఆలయానికి దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యం కోసం కెనరా బ్యాంకు కార్పొరేటు సామాజిక బాధ్యతగా బస్సును అందించడం ఆనందించదగ్గ విషయమని.. ఇందుకు కెనరా బ్యాంకు యాజమాన్యానికి అభినందనలు తెలిపారు.

దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శాంతికి అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దేవస్థానం కమిటీ సభ్యులు

ఘనంగా శరన్నవరాత్రులు

ప్రజాశక్తి - విజయవాడ వన్‌టౌన్ : దసరా శరన్నవరాత్రుల సందర్భంగా స్థానిక చిట్టినగర్‌లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో అమ్మవారు దసరా ఉత్సవాల ఎనిమిదవ రోజైన ఆదివారం శ్రీదుర్గాదేవి అలంకారంతో దర్శనమిచ్చారు. తెల్లవారుజాము నుంచే దేవస్థానం యాత్రికులతో కిటకిటలాడింది. అమ్మవారిని ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ శాంతి దర్శించుకుని పట్టు చీరను సమర్పించారు. ఆమెకు దేవస్థానం పాలకవర్గం స్వాగతం పలికి అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి సత్కరించారు. ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ అనురాధ, తెలుగుదేశం నాయకులు నాగుల్ మీరా, పెందుర్తి శ్రీనివాస్ తదితరులు అమ్మవారిని దర్శించుకోగా వారిని ఆలయ కమిటీ సముచిత రీతిన సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు, కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులు బెవర సూర్యనారాయణ మాట్లాడారు. రోజూ వేలాదిమంది అమ్మవారిని దర్శించుకుంటున్నారన్నారు. దసరా ఉత్సవాల కార్యక్రమంలో దేవస్థానం పాలక మండలి ఉపాధ్యక్షులు మరుపిళ్ళ సత్యనారాయణ, బెవర శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులు పొట్నూరి దుర్గాప్రసాద్, శీరం వెంకట్రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొరగంజి భాస్కరరావు, కార్యవర్గ సభ్యులు పోతిన బేసికంటేశ్వరుడు, పాల్గొన్నారు.

నందిగామ : నందిగామ పట్టణం 3వ వార్డులో దసరా శరన్నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన కనకదుర్గమ్మ అమ్మవారి విగ్రహాన్ని నందిగామ శాసన సభ్యులు మొండితోక జగన్ మోహన్‌రావు ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. నందిగామ పట్టణంలో 18 వ వార్డులో దసరా శరన్నవ రాత్రుల్లో కనకదుర్గమ్మ అమ్మవారి విగ్రహానికి నందిగామ శాసన సభ్యులు మొండితోక జగన్ మోహన్‌రావు శనివారం రాత్రి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేను విగ్రహ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. 3వ వార్డు కౌన్సిలర్ ఖాలీక్, 18వ వార్డు కౌన్సిలర్ భండారు గంగానమ్మ, నందిగామ సొసైటీ చైర్మన్ పాములపాటి రమేష్, వైసీపీ నియోజక వర్గ నాయకులు యార్లగడ్డ సత్య నారాయణ ప్రసాద్, పారుపల్లి హరి, భండారు వెంకట్రావు, ప్రజా ప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, విగ్రహ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. నందిగామ 16వ వార్డు కనక దుర్గమ్మ దేవాలయంలో ఆదివారం రాత్రి కోలాటం పలువురిని ఆకట్టుకుంది. మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కోలాటం నత్యం ప్రజలను ఉత్సాహ పరిచింది. నందిగామ మండలంలో దేవి శరన్నవ్రత ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. దసరా ఉత్సవాల పురస్కరించుకొని ఎనిమిదో రోజు ఆదివారం అంబారుపేట శ్రీ సత్యమ్మ అమ్మవారు శ్రీ కనకదుర్గదేవిగా, పల్లగిరి గట్టుపై త్రిశక్తి పీఠంలో త్రిమాతలకు కనకదుర్గదేవిగా ప్రత్యేక అలంకరణలు విశేష కుంకుమార్చనలు మూలమంత్ర హెూమోలు పూజలు నిర్వహించారు. నందిగామ పట్టణం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో సుఖ శ్యామల అమ్మవారు, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి శ్రీ చక్ర మందిరంలో శ్రీ వాసవి మాత, మరిడి మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలలో మహాలక్ష్మి దేవి కనక దుర్గాదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చింది.



దర్శించుకుంటున్న ఎంఎల్ఎ

వత్సవాయి : దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారు శ్రీ దుర్గాదేవి గా దర్శన మిచ్చారు. వత్సవాయిలో వత్సవాయి అమ్మ తల్లి దేవాలయం, లింగాల ఉమామహేశ్వర దేవాలయం, చిట్యాల శ్రీ వెంకటేశ్వర దేవాలయం, మక్కపేట ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం, మంగోళ్ళు రామాల యం దేవాలయం, భీమవరం ఆర్యవైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహాల వద్ద భక్తులే అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి రోజు అమ్మవారికి కట్టిన వస్త్రాలను రాత్రి సమయంలో పూజలు అయిన తర్వాత వేలంపాటలు నెరవేస్తు న్నారు. వేలంపాట ద్వారా చీరలను సొంతం చేసుకుంటున్నారు. మహిళలు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. వత్సవాయి గ్రామంలో మహమేరు శ్రీచక్ర వాసవి కన్యకా పరమేశ్వరి దేవి సహిత నవ ఉప ఆలయముల క్షేత్ర ప్రాంగణంలో శ్రీదేవి శరన్నవ రాత్రోత్సవంలో భాగంగా ఆదివారం దుర్గాష్టమి సందర్భంగా అత్యంత వైభవోపేతంగా శ్రీ చండీ హోమం నిర్వహించారు.

చండీహోమం చేస్తున్న దృశ్యం

కంచికచర్ల : దసరా ఉత్సవాలు ఆదివారం 8వ రోజు ఘనంగా నిర్వహించారు. స్థానిక పశువుల ఆస్పత్రి రోడ్లో ఏర్పాటు చేసిన కనకదుర్గ విగ్రహాన్ని దుర్గాదేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. సొసైటీ అధ్యక్షుడు కాలవ పెదబాబు తదితరులు పాల్గొన్నారు. స్థానిక వసంత కాలనీలో విగ్రహాన్ని దుర్గాదేవిగా అలంకరించారు. ఈ సంద ర్భంగా అన్న దానం చేశారు. గని ఆత్కూరు, పరిటాల, మోగులూరు, గొట్టుముక్కల, కీసర తదితర గ్రామాల్లో విగ్రహాలను అలంకరించి పూజలు నిర్వహించారు.

పూజలు చేస్తున్న దశ్యం

మైలవరం : దసరా శరన్నవ రాత్రుల్లో భాగంగా స్థానిక కోట వెనుక ఉన్న కోట మహాలక్ష్మి ఆలయంలో అమ్మవారి నీ ఆదివారం 200 మంది సువాసినీలచే సామూహిక గౌరీ ఆరాధన జరిగింది. పూజల అనంతరం 108 రకాల ప్రసాదాలను అమ్మవారికి సమర్పించారు. అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఇబ్రహీంపట్నం : దేవీ నవరాత్రులను పురస్కరించుకుని కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన విగ్రహాల వద్ద కొండపల్లి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి గుంజ శ్రీనివాసు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో శ్రామిక నగర్‌లో కనకదుర్గ అమ్మవారి దేవాలయం వారు ఏర్పాటు చేసిన విగ్రహానికి, దుర్గా గణేష్ కమిటీ వారు ఏర్పాటు చేసిన విగ్రహానికి పూజలు నిర్వహించారు. అనంతరం కొండపల్లిలో మహాలక్ష్మి బొడ్డురాయి సెంటర్ యూత్ ఏర్పాటు చేసిన విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుంజ శ్రీనివాసు అన్నసంతర్పణకు వారి సొంత నిధులతో కనక దుర్గమ్మ గుడికి రూ.10 వేలు, దుర్గా గణేష్ కమిటీకి రూ.10 వేలు, మహాలక్ష్మి అమ్మవారి బొడ్డు రాయి సెంటర్ యూత్ వారికి రూ. 10వేలు అంద జేశారు. ఈ కార్య క్రమంలో ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాంద్ర కొండ గురవయ్య, కొండ పల్లి మున్సి పాలిటీ అధ్యక్షులు మిక్కిలి శరభయ్య, కౌన్సిలర్ అడపా వెంకయ్య నాయుడు, పార్టీ నాయకులు కుమ్మరి శ్రీనివాసరావు, వి.సురేష్ ఆంజనేయులు పాల్గొన్నారు.

వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శరన్నవరాత్రులు

కొండ పల్లి మున్సి పాలిటీలో వేంచేసి యున్న వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి శరన్నవ రాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహి స్తున్నారు. దేవి నవ రాత్రులను పురస్క రించుకుని కొండపల్లి వైసిపి ప్రతి నిధులు కొండపల్లి శ్రీ చెన్న కేశవ రామా లయంలో వేంచేసి ఉన్న వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారిని దర్శించుకుని వేద ఆశీర్వ చనం తీసుకున్నారు. ఈ కార్య క్రమంలో మునిసిపల్ చైర్మన్ అభ్యర్థి గుంజ శ్రీనివాస్, కౌన్సిలర్స్ కుమ్మరి శ్రీనివాసు, అడపా వెంకయ్య నాయుడు, వైసిపి టౌన్ ప్రెసిడెంట్ మిక్కిలి శరభయ్య, జిల్లా జనరల్ సెక్రటరీ కాంద్ర కొండ గురవయ్య, దేవాలయ కమిటీ చైర్మన్ పల్లపోతు బ్రహ్మజీ పాల్గొన్నారు.

శ్రీ దుర్గాదేవి అలంకారంలో దుర్గమ్మ దర్శనం

ఆదివారం కావడంతో భారీగా తరలివచ్చిన జనం

ప్రజాశక్తి - విజయవాడ వన్‌టౌన్ : ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు ఆదివారం శ్రీ దుర్గాదేవిగా దుర్గమ్మ దర్శనమిచ్చారు.

అమ్మవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

దుర్గాదేవి అలంకారంలో ఉన్న దుర్గమ్మను పలువురు ప్రముఖులు దర్శించు కున్నారు. మంత్రి కారుమూరి నాగేశ్వర రావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, రాజ్యసభ సభ్యులు కనకమేడల రవీంద్ర కుమార్, ఎపిఎస్‌పిఎఫ్ ఐజి టి.వెంకటరామి రెడ్డి, ఎన్టీఆర్ జిల్లా ప్రిన్సిపల్ జడ్జి అరుణ సారిక, హైకోర్టు న్యాయమూర్తులు కెఎల్ఎన్ఎస్ చక్రవర్తి, బి, కృష్ణమోహన్, ఎన్, విజయ, భానుమతి తదితర ప్రము ఖులు అమ్మవారిని దర్శించుకున్న వారిలో వున్నారు. రాష్ట్రంలో ప్రజలందరూ సర్వసంపదలతో సుభిక్షంగా ఉండేలా జగన్మాతను కోరుకున్నానని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. దుర్గాదేవి అవతారంలో దర్శనమిస్తున్న జగన్మాతను దర్శించుకునేందుకు శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానానికి వచ్చిన ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వచనం అందించి, అమ్మవారి శేష వస్త్రం, ప్రసాదం, చిత్రపటాన్ని అందజేశారు.

దుర్గమ్మను దర్శించుకోవటానికి వచ్చిన మంత్రి కారుమూరి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు

హైకోర్టు న్యాయమూర్తి కెఎల్ఎన్ఎస్ చక్రవర్తికి అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఆలయ అధికారులు

హైకోర్టు న్యాయమూర్తి భానుమతికి అమ్మవారి ఆశీర్వాదం అందజేస్తున్న దృశ్యం

దర్శనానికి విచ్చేసిన ఏపీఎస్‌పిఎఫ్ ఐజి టి. వెంకట రామిరెడ్డి

దుర్గమ్మను దర్శించుకోవటం అదృష్టం : అచ్చెన్నాయుడు

వన్‌టౌన్ : దేవి శరన్నవ రాత్రుల్లో అత్యంత ముఖ్య మైన రోజు దుర్గాష్టమి రోజున అమ్మ వారిని దర్శించు కోవడం చాలా అదష్టంగా భావిస్తున్నానని ఏపీ టీడీపీ అధ్యక్షుడు కింజారపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆదివారం ఇంద్రకీలాద్రి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఆయన మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ "అమ్మవారిని దర్శించుకుని మనస్ఫూర్తిగా రెండు విషయాలు అమ్మవారిని కోరుకున్నానని తెలిపారు. ఎన్ని కేసులు బనాయించిన కడిగిన ముత్యంలాగా చంద్రబాబు బయటకు వస్తారని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

ఆశీర్వాదం అందుకుంటున్న అచ్చెన్నాయుడు

నృత్య ప్రదర్శన

జగ్గయ్యపేట: మండ లంలోని బలుసు పాడు శ్రీ గురుధాం ధర్మ క్షేత్రంలో శరన్నవ రాత్రి ఉత్స వంలో భాగంగా ఆదివారం శ్రీసత్యా కూచిపూడి డాన్స్ అకాడమీ ఆధ్వ ర్యంలో చిన్నారుల నాట్య ప్రదర్శన జరిగింది. శివశ్రీ గెంటేల వెంకట రమణ, వసంత లక్ష్మీ దంపతులు నత్యం చేసిన చిన్నా రులకు బాలా రాధన చేసి సత్కరించారు. అకాడమీ నిర్వాహకులు రామకష్ణ, కష్ణవేణి దంపతులను సత్కరించి అభినం దించారు. మండలం లోని మల్కాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్య క్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్ పాల్గొన్నారు. అన్నదానాన్ని ప్రారంభించారు. **పెనుగంచిప్రోలు :** స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి ఆలయంలో గల శ్రీ అంకమ్మ అమ్మవారి ఆలయ వెండి తాపడం తయారు నిమిత్తం కుక్కపల్లి. చెన్నకేశవ రావు 50, 116 రూపాయలు కష్ణాజిల్లా ఉయ్యూరు మండలం కడవకొల్లు గ్రామ వాస్తవ్యులు యాదవ రెడ్డి హరికష్ణ ప్రసాద్ కష్ణ జ్యోతి దంపతులు అన్నదాన పథకానికి రూ.10,116లు ఆలయ కార్య నిర్వహణ అధికారి డిప్యూటీ కలెక్టర్ కె.రమేష్ నాయుడు సూచనల మేరకు ఆలయ ఎఇఒ తిరుమలేశ్వర్రావు ఆలయ ఇన్‌స్పెక్టర్ బద్దుల కష్ణమోహన్‌కు విరాళమిచ్చారు. ఆలయ అర్చకులు ఆశీర్వచనంతీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఫిట్స్ వచ్చిన చిన్నారికి చికిత్స

వన్‌టౌన్ : ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల ఎనిమిదో రోజు శ్రీ దుర్గాదేవి అలంకారంలో దుర్గమ్మ దర్శన మిచ్చారు. అయితే దుర్గగుడికి అమ్మవారి దర్శనం కోసం ఆదివారం కుటుంబ సభ్యులుతో విచ్చేసిన ఓ చిన్నారికి క్యూ లైన్‌లో ఫిట్స్ రావడంతో వెంటనే చికిత్స అందించేందుకు పాలకమండలి చైర్మన్ కర్నాటి రాంబాబు తగిన ఏర్పాట్లను చేశారు.

రైలు కింద పడి ఒకరు మృతి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

వెళుతున్న రైల్లో నుంచి దిగుతూ ప్రమాదవ శాత్తు రైలుకింద పడి ఒకరు మృతి చెందిన సంఘటన సత్తెనపల్లి రైల్వే స్టేషన్ లో ఆదివారం జరిగింది. ఈ ప్రమాదంలో మేడికొండూరు మండలం సిరిపురం గ్రామానికి చెందిన కంకణాల శివప్రసాద్ (53) మృతి చెందాడు. బంధువులతో కలిసి సికింద్రాబాద్ వెళ్ళేందుకు సత్తెన పల్లి రైల్వేస్టేషన్‌కు చేరుకున్నాడు. బంధువులు గుంటూరులో పల్నాడు ఎక్స్ ప్రెస్ ఎక్కారు. ఈ క్రమంలో పల్నాడు ఎక్స్ ప్రెస్ అనుకుని సత్తెనపల్లి వచ్చిన ప్రత్యేక రైలు శివప్రసాద్ ఎక్కి బంధు వులకు ఫోన్ చేశారు. రైలు దిగమని చెప్పడంతో వెళుతున్న రైల్లో నుంచి దిగేందుకు ప్రయత్నించడంతో కాలు జారి రైలు కింద పడి పోయాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సత్తెనపల్లి ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతునికి భార్య దేవితో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు. రైల్వే పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మతిస్థిమితం లేని యువకుడు అదృశ్యం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణానికి చెందిన జి సాయి రామకృష్ణ (21) గత ఎనిమిది సం వత్స రాలుగా మతిస్థిమితం తప్పి ఇంట్లోనే ఉం టున్నాడు. శనివారం రాత్రి తల్లి నాగలక్ష్మి ఇంట్లో నుంచి బయటకు వచ్చి మరలా వెళ్లి చూడగా కనబడటం లేదని పట్టణ పోలీస్ స్టేషన్ ఆదివారం ఫిర్యాదు చేసింది. ఎవరి కైనా కనపడితే పట్టణ పోలీసులకు తెలియజేయాలని కోరారు.

ప్రభుత్వ లాంఛనాలతో ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ అంత్యక్రియలు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆకస్మికంగా మతి చెందిన ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ ప్రత్తిపాటి శేషగిరిరావు (61) మతదేహానికి కార్పొరేషన్ పరిధి నిడమర్రులో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. పల్నాడు జిల్లా హెడ్ క్వార్టర్స్ లో విధులు నిర్వహిస్తున్న ఆయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఓ ప్రైవేట్ వైద్యశాల లో చికిత్స పొందుతూ శనివారం మతి చెందాడు. మతదేహాన్ని నిడమర్రు కు తరలించి ప్రభుత్వ లాంఛనాలతో ఆదివారం అంత్యక్రియలు నిర్వహించారు. పల్నాడు డీఎస్పీ చిన్ని కష్ణ, మంగళగిరి రూరల్ సీఐ భూషణం, ఎస్ఐ క్రాంతి కిరణ్ లతో పాటు పలువురు పోలీస్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక టిప్పర్ పట్టివేత

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

అక్రమంగా తరలిస్తున్న ఓ ఇసుక టిప్పర్ ను ఎస్ ఈ బీ అధికారులు పట్టుకున్నారు. మంగళగిరి రూరల్ ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపిన వివరాల మేరకు... తుళ్లూరు మండలం వెంకట పాలెం నుంచి మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధి కురగల్లు మీదుగా అక్రమంగా టిప్పర్ లో ఇసుక తరలిస్తున్నారు. సమా చారం అందుకున్న ఎస్ ఈ బీ సిబ్బంది అక్రమంగా ఇసుక తర లిస్తున్న టిప్పర్ ను సీజ్ చేసి మంగళగిరి రూరల్ పోలీసులకు అప్పగించగా ఎస్ఐ క్రాంతి కిరణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'ప్రజాద్రోహులను ఓడించండి'

ప్రజాశక్తి - తుళ్లూరు

ప్రజలకు ద్రోహం చేస్తున్న వైసిపి,బిజెపి,బిఆర్ఎస్ పార్టీలను చిత్తుగా ఓడించాలని కాంగ్రెస్స్ పార్టీ ఎస్సి సెల్ రాష్ట్ర కో ఆర్డి నేటర్ మెండెం కోటేశ్వరరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం తుళ్లూరులో మాట్లాడుతూ, తెలంగాణలో బిఆర్ఎస్,బిజెపి కుమ్మక్కు రాజకీయాలు నడుపుతున్నాయని,రాష్ట్రంలో వైసిపి తో కలిసి అభివృద్ధిని అడ్డుకుం టున్నాయని మండిపడ్డారు. ఎపికు రాజ ధాని లేని స్థితి కి వైసిపి,బిజెపి,బి ఆర్ఎస్ కారణ మన్నారు.

విద్యుత్ శాఖాధికారుల నిర్లక్ష్యంతో గేదెలు మృతి

ప్రజాశక్తి - రాజుపాలెం

మండల పరిధిలోని బలిజేపల్లి-గణపవరం గ్రామాల మధ్య గల సైదమ్మ సప్టా వద్ద ఐదు గేదెలకు విద్యుత్ షాక్ తగిలి మృత్యువాత పడ్డాయి. మృతి చెందిన గేదేలు బలిజేపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ ప్రసాద్‌వి. గ్రామస్తులు మాట్లా డుతూ గతంలో కూడా అదే ప్రదేశంలో గేదెలు చని పోయాయని, అక్కడ విద్యుత్తు తీగలు కిందకు వేలాడు తుంటాయని, ఈ విషయమై విద్యుత్ శాఖాధికారులకు చెప్పినా వారు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. విద్యుత్ శాఖాధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ సంఘటన జరిగిందని గ్రామస్తులు అన్నారు. మండల పరిధిలో అన్ని గ్రామాల్లో కూడా విద్యుత్ శాఖ అధికారులు సమస్యలపై పట్టించుకున్న పాపాన పోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఒకసారి కొండమోడులో, మరోసారి రాజుపాలెంలో విద్యుత్ శాఖ కు సంబంధించిన కార్యాలయాలను ముట్టడించారు. కానీ ఫలితం శూన్యం అని అన్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, ఉన్నత విద్యుత్ శాఖ అధికారులు గాని పట్టించుకోవాలని, మండల పరిధిలో విద్యుత్ శాఖాధికారులు సక్రమంగా పనిచేసేలా చూడా లని గ్రామస్తులు కోరుతున్నారు. చనిపోయిన గేదేలకు సంబంధించి సుమారు రూ.2.50 లక్షల వరకు నష్టం జరిగిందని చెప్పారు.

బీరువా పగలగొట్టి ఐదు సవర్ల బంగారం, నగదు చోరీ



ప్రజాశక్తి-నాదెండ్ల

ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు బీరువా పగలగొట్టి ఇంట్లో ఉన్న ఐదుసవర్ల బంగారం, ఒక లక్ష యాభై వేల రూపాయలు నగదు అపహరించిన సంఘటన మండలంలోని సాతులూరు గ్రామంలో ఎస్సీ కాలనీలో శనివారం చోటు చేసుకుంది. నాదెండ్ల పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం సాతూ లు రు గ్రామానికి చెందిన తా డిగిరి కిషోర్ ఇతను ఓ స్పిన్నింగ్ మిల్లులో కార్మికుడిగా పని చేస్తూ జీవనం సాగిస్తుండేవాడు ఇతనికి భార్య ముగ్గురు పిల్లలు పిల్లలకు దసరా సెలవులు రావడంతో సెలవులు నిమిత్తం అత్తగారిల్లు అయిన యనమదల గ్రామానికి వెళ్లారు ఆ సమయంలో గుర్తుతతెలియని వ్యక్తులు తాళాలు పగలగొట్టి బీరువాలో ఉన్న రూ.1,50,000 నగదు, బంగారాన్ని అపహరించారు. కొద్ది దూరంలో ఉన్న తల్లి అక్కడికి ఊడ్చేందుకు వెళ్ళగా తాళాలు పగలగొట్టి బట్టలు చెల్లాచెదురుగా పడి ఉండటం గమ నించింది. వెంటనే ఫోన్ చేసిచెప్పడంతో, మాదెండ్ల పోలీసులకు కిషోర్ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

ప్రసాదాలు పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీ దేవి శరన్నవరాత్రి మహెూత్సవాలను పరిష్కరించుకొని ఆదివారం రాత్రి స్థానిక భగీరథ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో యాత్రికులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ నేరేళ్ల లక్ష్మీ రాధిక హాజరై ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు, ట్రస్ట్ బోర్డు సభ్యులు కొల్లి ముసలారెడ్డి, రేఖా వకుళా దేవి, కొల్లి వెంకట బాబురావు, అద్దంకి వెంకటేశ్వం రావు, ట్రస్ట్ ప్రతినిధులు జుట్రూ ఏడుకొండలు, కర్నాటి శివ సత్యనారాయణ, రెడ్డి రాఘవ, మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యులు అన్నపురెడ్డి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ప్రజలకు గల్లా జయదేవ్ దసరా శుభాకాంక్షలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రజలకు గుంటూరు పార్లమెంట్ సభ్యులు గల్లా జయదేవ్ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ పండుగ చేసుకుంటున్నామన్నారు. ప్రతి ఒక్కరికీ మంచి జరగాలని, ప్రతి ఇంటా సుఖశాంతులు ఫరిడ విల్లాలని జయదేవ్ ఆకాంక్షించారు. రాష్ట్రం సుభిక్షంగా వెలగాలని, ప్రజలందరికీ అన్నింటా శుభం చేకూరాలని కోరారు. ఎప్పటికైనా మంచిదే అంతిమ విజయమని మానవాళికి చాటి చెప్పిందని తెలిపారు. రా పండుగలో మన సంప్రదాయం, సంస్కృతితో పాటు ఆత్మీయత ఉందని, ఈ పర్వదినాన్ని ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని జయదేవ్ ఆకాంక్షించారు. టిడిపి కార్యకర్తలకు, కుటుంబ సభ్యులకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

కార్మిక సంఘాల సమావేశం

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

పొన్నూరు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యాలయము నందు ఏఐటీయూసీ కార్మిక సంఘాల సమావేశం నిర్వహించబడినది ఈ కార్యక్రమానికి పొన్నూరు నియోజకవర్గ ఏఐటి యుసి అధ్యక్షులు ఆరేటి రామారావు అధ్యక్షత వహించగా. ముఖ్య అతిథులుగా పాల్గొన్న గుంటూరు జిల్లా ఎఐటియుసి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మేడా హనుమంతరావు మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి కార్మిక కార్మిక సంఘంగా ఏఐటీయూసీ 1920 అక్టోబర్ 31వ తేదీన ముంబై నగరంలో స్థాపించబడిందని అన్నారు. లేబర్ కోడ్లను వెంటనే ఎత్తివేయాలని కార్మికులకు రక్షణ చట్టాలు తేవాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవం అక్టోబర్ 31న జెండా ఆవిష్కరణలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.



శివాలయాన్ని దర్శించుకున్న ఎంపీ

ప్రజాశక్తి-పెదకాకాని రూరల్

పెదకాకాని శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి దేవాలయాన్ని ఆదివారం ఆళ్ల అయోధ్య రామిరెడ్డి దర్శించు కున్నారు. ఆలయ సహాయ కమిషనర్ ఎం శ్రీనివాస్ రెడ్డి, పాలకమండలి చైర్మన్ అమ్మిశెట్టి శివశంకర్ రావు, ఆలయ అర్చక స్వాములు, వేద పండితులు స్వాగతం పలికారు. పాలకమండలి సభ్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు ఎమ్మెల్యే శ్రీదేవి శుభాకాంక్షలు

ప్రజాశక్తి - తుళ్లూరు

స్థానిక ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి నియోజకవర్గ ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చెడు ఎంత దుర్మాం గ్గమైనదైనా అం తిమ విజయం మంచినే వరి స్తుం దన్న సందేశాన్ని దసరా పండుగ తెలియ జేస్తుం దన్నారు. ప్రజలందరికీ శుభం కలగాలని,అన్నింటా విజయాలు సిద్ధించాలని కోరుకుంటున్నట్టు ఆదివారం తెలిపారు.

దుర్గాదేవిగా వాసవీ కన్యకాపరమేశ్వరి

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

పొన్నూరు పట్టణంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలలో భాగంగా ఆది వారం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు శ్రీ దుర్గా దేవి అవతారంలో దర్శనమిచ్చారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఈనెల 24వ తేదీన మంగళవారం సాయంత్రం కేరళ వాయిద్యాలతో, కర్ణాటక విన్యాసాలతో, బాణాసంచాతో, అత్యంత వైభవంగా అమ్మవారిని సింహాసనంపై ఊరేగించనున్నట్లు పొన్నూరు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కారుమూరి ప్రకాష్ తెలిపారు.

మల్లేశ్వరస్వామి దేవస్థానంలో మహోత్సవాలు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీ దేవి శరన్నవరాత్రి మహెూ త్సవాలలో భాగంగా ఎనిమిదవ రోజైన ఆదివారం అమ్మ వారు శ్రీ కాళికాదేవిగా యాత్రికులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారికి అలంకార పూజలతో పాటు కుంకుమార్చనలు నిర్వహించారు. దాతలు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లక్కీ డీప్ నిర్వహించి దాతలు సమర్పించిన స్వామివార్ల శేష వస్త్రాలను యాత్రికులకు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు చైర్మన్ శ్రీమతి నేరేళ్ల లక్ష్మీ రాధిక, మురళీమోహన్ కృష్ణ దంపతులు, ట్రస్ట్ బోర్డు సభ్యులు కొల్లి ముసలారెడ్డి, రేఖా వకుళాదేవి, కొల్లి వెంకట బాబురావు, అద్దంకి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. దేవస్థానం ఈవో అన్నపురెడ్డి రామకోటి రెడ్డి పర్యవేక్షించారు.

CHANGE OF NAME

I, **SAKILA KALYANI ANUSHA** (Old Name), D/o Venkata Narayana Kota, Resident of Flat No. 504, Vajra Towers, Ramireddypet, Narasaraopet Town, Palnadu Dist. -522601, Andhra Padesh. My name has been changed to **KOTA KALYANI ANUSHA** (New Name). Hereafter my name known as **KOTA KALYANI ANUSHA.**

పాఠశాల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-పెదకూరపాడు

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని 1973 సంవత్సరపు 10వ తరగతి పాఠశాల పూర్వ విద్యార్థులు అన్నారు. 50 సంవత్సరాల అనంతరం పూర్వ విద్యార్థులు ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఉన్నతంగా బతకటానికి పాఠశాల విద్య ఎంతో ఉపయోగపడిందని కొనియాడారు. పాఠాలు బోధించిన ఇద్దరు ఉపాధ్యాయుల ఉపన్యాసాలు రికార్డు చేసి విన్నారు. మరణించిన వారికి శ్రద్ధాంజలి ఘటించారు. బాల్య స్మృతులను నెమర వేసుకున్నారు. కలసి భోజనం చేశారు. కార్యక్రమానికి పూర్వ విద్యార్థి వజీర్ ఖాన్ అధ్యక్షత వహించారు. మాజీ ఎక్సైజ్ మంత్రి నెట్టెం రఘురాం, ప్రాఫిట్ షఉ కంపెనీ డైరెక్టర్ కోటేశ్వరరావు, మాజేటి గురవయ్య కాలేజీ రిటైర్డ్ ప్రిన్సిపాల్ అబ్దుల్ జలీల్, డాక్టర్ రత్తయ్య పూర్వ విద్యార్థులు,ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకాని వెంకటరమణ పాల్గొన్నారు.

అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకుల పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జిల్లా శిశు సంక్షేమ శాఖలో పల్నాడు జిల్లాలోని అంగన్వాడీ కార్యకర్తల, సహాయకుల ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వడం జరి గిందని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.అరుణ తెలిపారు. పల్నాడు జిల్లాలో మొత్తం అంగన్వాడీ కార్యకర్తల పోస్టులు 13, అంగన్వాడి ఆయాలు పోస్టులు 74 ఖాళీలుగా ఉన్నాయని వీటికి సంబం ధించి నోటిఫికేషన్ ఇచ్చినట్లు చెప్పారు. దీనికి సంబంధించి ఖాళీలు డివిజన్ వారీగా నరసరావుపేట డివిజన్ అంగన్వాడీ కార్యకర్తల పోస్టులు 3, అంగన్వాడీ సహాయకుల పోస్టులు 41, గురజాల డివిజన్ అంగన్వాడీ కార్యకర్తల పోస్టులు 6, సహా యకుల పోస్టులు 13, సత్తెనపల్లి డివిజన్ పరిధిలో అంగ న్వాడీ కార్యకర్తల పోస్టులు 4, ఆయా పోస్టులు 20 ఉన్నట్లు తెలిపారు. ఆయా పోస్టులకు అర్హులైన వారు అక్టోబర్ 31 లోపు దరఖాస్తు చేసు కోవాలని, వివరాలకు ఆయా గ్రామాల పరిధిలోని సచివాల యాలు లేదా ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.



210 మందికి ఉచిత వైద్యసేవలు

ప్రజాశక్తి - యడ్లపాడు

యడ్లపాడు అభివృద్ధి కమిటీ, లింగారావుపాలెం విజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బిసి, షుగర్ ఉచిత వైద్యశిబిరాన్ని స్థానిక పిఆర్ విజ్ఞాన కేంద్రంలో ఆదివారం నిర్వహించారు. నిర్వహించడం జరిగింది. ఈ మెడికల్ క్యాంప్ లో దాదాపు 210 మంది పేషెంట్లకు బీపీ షుగర్ ట్యాబ్లెట్లను రెండు నెలలకు సరిపడా ఇచ్చారు. కార్యక్రమంలో సీనియర్ డాక్టర్ లింగమల్లు మోహన్ భాస్కర్ డాక్టర్లు జూనియర్ డాక్టర్లు గుంటుపల్లి భవ్య తేజ, గుంటుపల్లిదివ్య తేజ , నేలటూరి రాజశ్రీ పాల్గొని పేషెంట్లకు తగిన సూచనలు అందించారు. కార్యక్రమంలో యడ్లపాడు అభివృద్ధి కమిటీ సభ్యులు గోనుగుంట్ల కిరణ్,ముత్తవరపు వేణుగోపాల్, ఆరుమళ్ళ నాగ చౌదరి ,ముత్తవరపు రవీంద్రబాబు, కేతా రామబ్రహ్మం, పోపూరి శ్రీనివాస రావు పాల్గొన్నారు.

టిడ్కో కాలనీలో మద్యం అక్రమ విక్రయాలు

- క్వార్టర్ బాటిల్‌పై ఉన్న ధరకు అదనంగా వసూలు
- సింగ్‌నగర్-కాలనీ మార్గంలో మందుబాబుల ఆగడాలు
- భయపడుతున్న మహిళలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

చిలకలూరిపేట పట్టణంలో ఉన్న సింగ్‌నగర్ నుంచి రెండు మూడు కిలోమీటర్ల దూరంలో 52 ఎకరాలలో నిర్మించిన టిడ్కో ఇళ్లు ఉన్నాయి. సింగ్‌నగర్ నుంచి చెరువు గట్టుకు వెళ్లే మార్గంలో ఉన్న ఈ కాలనీలో సంఖ్య ఐదు వేల వరకూ ఉన్నా వాటిలో కొన్ని ఖాళీగా ఉన్నాయి. మిగిలిన ఇళ్లలో సుమారు రెండు వేల మంది వరకు నివసిస్తుంటారు. టిడ్కో కాలనీలో కొంతమంది బెల్టు షాపులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. క్వార్టర్ బాటిల్‌పై ఉన్న ధరకు అదనంగా రూ.20 నుంచి రూ.30 వరకు వసూలు చేసున్నారు. రోజు వారీగా సుమారు మూడు కేసుల వరకు మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. అక్కడ నివసించే వారిలో చాలా మంది పనులు నిమిత్తం వెళ్లి సాయంత్రానికి తిరిగి ఇళ్లకు చేరుకునే వారిలో మహిళలు కూడా ఉన్నారు. సింగ్‌నగర్‌లో ప్రభుత్వ వైన్‌షాపు కూడా ఉంది. సాయంత్రం ఆరు గంటల నుంచి రాత్రి పన్నెండు గంటల వరకు సింగ్‌నగర్ నుంచి చెరువుగట్టున ఉన్న చింత తోపు వరకు మందుబాబులతో కిటకిట లాడుతూ ఉంటుంది. దీంతో, పనులు ముగించు కుని టిడ్కో ఇళ్లకు చేరే మహి ళలు భయపడి పోతున్నారు. ఆ మార్గం మధ్యలో ఉండే ఏ చేలో చూసినా సెల్‌ఫోన్ లైట్ల వెలుగులో మద్యం తాగే వారే ఉంటారని చెబుతున్నారు. మద్యం తాగిన తర్వాత ఖాళీ సీసాలను అక్కడే పగులగొట్టి పడేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ వైన్‌షాపులో మద్యం కొనుగోలు చేయలేకపోయిన వారు, ఆ షాపులో పనిచేసే వారికి ఎంతో కొంత ముట్ట జెప్పి, కొనుగోలు చేయాలనుకున్న మద్యం క్వార్టర్ బాటిల్ ధరకు అదనంగా చెల్లించి అక్కడికి తెప్పించుకుంటున్నారు. ద్విచక్రవాహనంలో లేదా ఆటోలోనో తీసుకువచ్చే మద్యం సీసాలను బియ్యపు సంచుల్లో లేదా కూరగాయల సంచుల్లో పెట్టుకుని మందుబాబులకు చేరవేస్తున్నారు. మందుబాబుల కారణంగా సాయంత్రం తర్వాత ఇళ్లకు వెళ్లాలంటే భయపడేవాళ్లమని, ఇప్పుడు ఏకంగా టిడ్కో గృహసముదాయాల్లోనే బెల్టు షాపులు ఉండటం మరింత భయం కలిగిస్తోందని మహిళలు వాపోయారు. మందు బాబుల ఇష్టారాజ్యమైందని, విమర్శలూ లేకపోలేదు. పోలీసులు హెచ్చరికలతోనే సరిపెడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

టిడ్కో కాలనీకి వెళ్లే మార్గమధ్యంలో ఉన్న పొలంలో మందుబాబులు పారేసిన ప్లాస్టిక్ గ్లాసులు

శాశ్వత అవుట్ పోస్టులు ఉండాలి

సిపిఎం పట్టణ కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం మద్యాన్ని ఎత్తివేస్తామని చెప్పి మడమ తిప్పిందని విమర్శించారు. బార్ అండ్ రెస్టారెంట్ల వాళ్లురాత్రి 12 గంటల వరకు అమ్మకాలు జరిపి, ఆ తర్వాత తలుపులు వేసి మరి విక్రయాలు కొనసాగిస్తున్నారని చెప్పారు. ఇప్పటికైనా మద్యం విక్రయాలను ఆపాలని, మందు బాబులపై కఠిన చర్యలు తీసుకోవాలని, టిడ్కో కాలనీలో శాశ్వత పోలీస్ అవుట్ పోస్టులు ఉండాలని, సిసి కెమెరాలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

చెట్ల మధ్యలో కూర్చుని మద్యం తతాగేందుకు ఏర్పాటు చేసుకున్న రాళ్లు

మోడీ వినాశకర విధానాలను వ్యతిరేకించండి

ప్రజాశక్తి-సత్తెనపల్లి

బిజెపి అనుసరిస్తున్న కార్పొరేట్ కమ్యూనల్, విధానాలకు వ్యతిరేకంగా ప్రత్యామ్నాయంగా సిపిఎం ప్రజల ముందు ఉంచుతున్న ప్రణాళికకు మద్దతు తెలపాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ పేర్కొన్నారు. రాజుపాలెం మండలంలో సిపిఎం ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజా చైతన్య యాత్రను మూడో రోజుగ దేవరంపాడులో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ అనుసరిస్తున్న విధానాలు దేశానికి వినాశకరంగా తయారయ్యాయని, మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా, విశాఖ స్టీల్ ప్లాంట్ లాంటి ప్రజా సంపదలను ప్రైవేటు వారికి అప్పగించడానికి సిద్ధమవుతున్న మోడీ విధానాలను వ్యతిరేకించాలన్నారు. మన రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలు మోడీని బలపరచడాన్ని ఆయన తప్పు పట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి విడిపోయిన తర్వాత మన రాష్ట్రానికి వ్యవసాయమే ప్రధాన జీవనాధారం అని, అలాగే మన పల్నాడు జిల్లా కూడా వ్యవసాయమే ప్రధాన జీవనాధారమని, అటువంటి వ్యవసాయం తీవ్రమైన సంక్షోభంలో ఉన్నప్పటికీ పాలకులు పట్టించుకోవడంలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పల్నాడు జిల్లాలో గత సంవత్సరం కూడా లక్షన్నర ఎకరాలు సాగు భూమి బీడుగా మారిందని, కేవలం పంటలు గిట్టుబాటు కానందు వల్ల, ఈ సంవత్సరం వర్షాలు అననుకూల వాతావరణంతో సగం పైర్లు అసలు వేయలేదని, వేసిన భూమిలో కూడా పైర్లు ఎండిపోతున్నాయని, అన్నారు. సిపిఎం ప్రజల అబివృద్ధిని దృష్టిలో ఉంచుకొని 30 డిమాండ్లను రూపొందించి, వాటిని సాధించడం కోసం బిజెపికి వ్యతిరేకంగా విశాల శక్తులను ఏకం చేయడానికి కృషి చేస్తోందని, సిపిఎం విధానాలను ప్రజానీకం బలపరచాలని కోరారు. సిపిఎం పాదయాత్ర కార్యక్రమం ఆదివారం దేవరంపాడు, పెద్ద నెమలిపురి, కోటనేమిలిపురి, కొండమోడు, అంచులవారిపాలెం, అనుపాలెం, చౌటుప్పపైపాలెం మీదుగా పులిచింతల ఆర్ఆర్ సెంటరులో ప్రచారంతో ముగిసింది. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆంజనేయ నాయక్ మాట్లాడుతూ నవంబర్ 15వ తేదీ విజయవాడలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యామ్నాయ విధానాల కోసం, రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం భారీ ప్రజా ప్రదర్శన, బహిరంగ సభ జరగనుందని చెప్పారు. సభలో సిపిఎం ఆల్ ఇం డియా నాయకులు పాల్గొంటారని, ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్య క్రమంలో తెలగపల్లి శ్రీను, ఎ. లక్ష్మీశ్వర్ రెడ్డి, బెల్లం కొండ దుర్గారావు, కె.దుర్గారావు, శ్రీలక్ష్మి ,గుంటూరు మల్లే శ్వరి, తెలగపల్లి కష్ణవేణి, రమణ, సృజనాబాయి, వెంకా యమ్మ, భూలక్ష్మి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గుంటూరు విజయ్‌కుమార్

జిల్లాలో ఫుట్‌బాల్ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-సత్తెనపల్లిరూరల్

పల్నాడు జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ సమావేశం సత్తెనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో (సుగాలి) ఆదివారం నిర్వహించారు. రాష్ట్ర ఫుట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి పల్నాడు జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి కె.సుబ్రహ్మణ్యేశ్వరరావు అధ్యక్షత వహించారు. పల్నాడు జిల్లాలో ఫుట్‌బాల్ అభివృద్ధికి కృషి పై, బాలబాలికలు, మహిళలు, పురుషుల టోర్నమెంట్ల నిర్వహణ విషయమై చర్చించారు. రాష్ట్ర ఫుట్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు, ఎంపి ఏలూరు కోటగిరి శ్రీధర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని క్రీడాకారులకు ఫుట్ బాల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్‌కు సుబ్రహ్మణ్యేశ్వర రావు, పల్నాడు జిల్లా ఫుట్‌బాల్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు, అసిస్టెంట్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ ఎ.శ్రీరామ్ రెడ్డి, ఐఎస్ నాగిరెడ్డి, ఎండి రియాజ్, ఎస్ఎం సుభాని, ఎస్ అచ్చిరెడ్డి, ఎస్‌కె జాన్ సైదా, నూరుల్లా, అంజిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, క్రీడాకారులు శుభా కాంక్షలు తెలిపారు.

పైరుకు నీరు కోసం ఇంజన్ల హోరు

ప్రజాశక్తి - కాకుమాను

నెర్రెలిచ్చిన వరిపొలాలను తడపడం కోసం ఆయిల్ ఇజన్లు ఘోష పెడుతున్నాయి.. అప్పులు చేసి పెట్టుబడులు సమకూర్చుకున్న రైతులు, కౌలురైతులు తాము కష్టించి సాగు చేసిన పంటను ఎక్కడ నష్టపోవాల్సి వస్తుందోనని కాల్వల వద్ద పడిగాపులు గాస్తున్నారు.. ప్రస్తుతం వ్యవసాయంలో నెలకొన్న నీటి కరువు తీవ్రతకు మండలంలోని రేటూరులోని ఒ పంట కాల్వ వద్ద ఆదివారం కనిపించిన ఇంజన్లు అద్దం పడుతున్నాయి. అన్ని గ్రామాల్లోనూ దాదాపు ఇదే పరిస్థితులు ఉన్నాయి.

మండలంలోని అప్పాపురం మీదుగా ప్రవహించే కొమ్మమూరు కెనాల్ ద్వారా మండలంలోని పలు గ్రామాలకు సాగు, తాగు నీరు అందుతుంది. కొమ్మమూరు కెనాల్ నుండి పంట కాల్వలకు, చెరువులకు నీరు పెట్టుకుంటూ ఉంటారు. కొమ్మమూరు కాల్వకు నీరు విడుదల చేయడంతో వాటిని పొలాలకు పెట్టి పైరును బతికించు కోవడానికి రైతులు నానా తంటాలు పడుతున్నారు. రేటూరులో మొత్తం సాగు భూమి 3100 ఎకరాలు కాగా ఇందులో రెండు వేల ఎకరాల్లోనే వరి సాగు చేశారు. మిగతా పొలాలు సాగునీరు రాని కారణంగా బీడుగానే ఉన్నాయి. కొమ్మమూరు కెనాల్‌కు సమీపంలో సాగైన పొలాలు కూడా నీరందక నేల నెర్రెలిచ్చింది. తాజాగా కెనాల్‌కు నీరు విడుదల చేయడంతో వాటిని పొలాలకు పెట్టుకునేందుకు రైతులు నానా తంటాలు పడుతున్నారు.

కెనాల్ నుండి నీరు పంట కాల్వల వరకూ రాకపోవడంతో రైతులు ఇంజన్లను ఆశ్రయిస్తున్నారు. కొమ్మమూరు కెనాల్‌లో ఇంజన్లు పెట్టి వాటిని పంట కాల్వలకు మళ్లించుకుంటున్నారు. పంట కాల్వల నుండి మళ్లీ నీటిని ఇంజన్ల ద్వారానే పొలాలకు పెట్టుకుంటున్నారు. ఇంజన్లు లేనిదే పొలానికి నీరందని నేపథ్యంలో సాగుదార్లంతా ఇంజన్లు కొనుక్కుంటున్నారు. ఒక్కో ఇంజన్ రూ.33-35 వేలు అవుతోందని, తాము సొంతంగానే కొనుక్కుంటున్నామని, గ్రామంలో 70కు పైగా ఇంజన్లు ఉన్నాయని, అయినా తమకు ప్రభుత్వ సహకారం, ప్రోత్సాహం, రాయితీలు వంటివి ఏమీ లేవని రైతులంటున్నారు.

ఇదిలా ఉండగా ప్రస్తుతం ఈ గ్రామంలో సాగవుతున్న పొలంలో 90 శాతం మంది కౌలురైతులే సాగు చేస్తున్నారు. వీరు ఎకరాలకు డబ్బు కౌలు అయితే రూ.20 వేలు, వడ్డు కౌలు అయితే 10 బస్తాలు చొప్పున చెల్లిస్తున్నారు. ఇప్పటికే ఎకరాలకు రూ.10-15 వేల పెట్టుబడి పెట్టారు. దీనికి అదనంగా ఇంజన్లకూ పెట్టుబడి పెట్టాల్సి రావడం, దానికోసమూ అప్పులు చేయాల్సి రావడంతో తీవ్ర ఆర్థిక భారాన్ని కౌల్దార్లు మోస్తున్నారు. ఇంజన్ లేని వారు డబ్బులు చెల్లించి కాల్వ దగ్గర ఒక ఇంజన్, పొలం దగ్గర ఒక ఇంజన్ పెట్టుకుంటేనే పొలానికి కాస్తయినా నీరందించ గలుగుతున్నారు.

ప్రస్తుతం గ్రామంలోని బుడకాల్వ వద్ద ఒకేసారి 15 ఇంజన్లను పెట్టి నీటిని పొలానికి మళ్లిస్తున్నారు. ఈ ప్రాంతంలో 1500 ఎకరాల పొలం ఉండగా ఈ ప్రాంతానికే కొమ్మమూరు కెనాల్ నీరందుతోంది. మిగతా ప్రాంతాల్లో సాగైన వారి ఇప్పటికే ఎండిపోయింది. అల్లీకాల్వ వద్ద ఇంజన్లు పెట్టడానికి కూడా సరిపడా స్థలం లేక రైతులు ఒక్కసారే కాకుండా దశల వారీగా ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇన్ని వ్యయప్రయాసలకోర్చి నీరు పెట్టినా ఇవి పొలంలో వారానికి మించి ఉండవని, వర్షం ద్వారా లేదా కాల్వల నుండి నేరుగా వస్తే రెండు మూడు వారాలు నిలుస్తాయని రైతులు చెబుతున్నారు.

పొలాలను తడిపేందుకు రైతుల తంటాలు



కొమ్మమూరు కెనాల్ నుండి పంట కాల్వలోకి నీటిని తరలిస్తున్న ఇంజన్లు.. నెర్రెలిచ్చిన పొలం (ఇన్‌సెట్)

ఈ కష్టమంతా నష్టాన్ని తగ్గించుకోవడానికే

25 ఎకరాల కౌలుకు వేశాను. ఇందుకుగాను రూ.4 లక్షల వరకూ పెట్టుబడి ఖర్చయింది. ఇందులో రూ.లక్షన్నర వరకూ ఇంట్లో బంగారం తనఖా పెట్టి, ఇంకో రూ.లక్ష గతేడాది పంటను అమ్మి సమకూర్చుకోగా మరో రూ.లక్షన్నర అప్పులు చేశాం. ఇన్ని అప్పులు చేసి వేసిన పైరుకు నీరు పెట్టడానికి నానా కష్టాలు పడాల్సి వస్తోంది. అయినా పంటమొత్తం చేతికొస్తుందనే నమ్మకం లేదు. మామూలుగా ఎకరాకు 35-40 బస్తాల పంట పండాలి. ఇప్పుడున్న పరిస్థితుల వల్ల 25 బస్తాలకు మించి పండేలా లేదు. మొదటి పంటలో నష్టాలు తప్పకున్నా దాన్ని తగ్గించుకోవడానికే కష్టపడుతున్నాం. రెండో పంటమీదే మా ఆశంతా.

రేటూరు వెంకటేశ్వరరావు, కౌలురైతు, రేటూరు.

ధర్నా చేస్తున్న వివిధ ప్రజా సంఘాల నాయకులు

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను నిరసిస్తూ ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు

పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ చేస్తున్న వరుస దాడులకు, దురాక్రమణలకు, నరమేధానికి వ్యతిరేకంగా పిఒడబ్ల్యూ, ఐఎఫ్‌టియు, ఎఐకెఎంఎస్, పిడిఎస్‌యు ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద ధర్నా నిర్వహించారు. ఇజ్రాయిల్ యుద్ధోన్మాదం నశించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి పిఒడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు ఎన్.విష్ణు, పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు యు. గనిరాజు, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి ఎన్.వి.కష్ణ మాట్లాడుతూ గత రెండు వారాలుగా ఇజ్రాయిల్ చేస్తున్న దాడులకు పాలస్తీనా నెత్తురోడుతోందని, ఇప్పటికే నాలుగు వేల మందికిపైగా పాలస్తీనియన్లు మరణించడంతో పాటు వేలాది మంది గాయాలు పాలయ్యారని అన్నారు. ఆసుపత్రులపై దుర్మార్గంగా బాంబులు వేసి చంపుతుందని, మహిళలు, పిల్లలు అధిక సంఖ్యలో చనిపోయారన్నారు. 1948 వరకూ ఇజ్రాయిల్ అంటూ ఒక దేశమే లేదని, నేడు పాలస్తీనా భూభాగంలో 80 శాతం ఆక్రమించి పాలస్తీనియన్లను కాందిశీకులుగా మార్చిందని, 75 ఏళ్లుగా పాలస్తీనా నెత్తురోడుతునే ఉందని ఉన్నారు. అమెరికా అండదండలతో ఇజ్రాయిల్ నేడు గాజా, వెస్ట్ బ్యాంక్‌లపై బాంబుల వర్షం కురిపిస్తోందని చెప్పారు. ఇజ్రాయిల్‌కు అనుకూలంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ఐక్యరాజ్య సమితి ఇప్పటికైనా చొరవ చూపి ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని ఆపాలని, 1948కి పూర్వం ఉన్న ప్రాంతాన్ని పాలస్తీనాగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పిఒడబ్ల్యూ జిల్లా కార్యదర్శి శీలం యేసమ్మ, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు టి.నాగేశ్వరరావు, నాయకులు లంక వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నేటి స్పందన కార్యక్రమాలు రద్దు

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని దసరా సందర్భంగా ఈ సోమవారం రద్దు చేసినట్లు జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖర్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు గమనించి సహకరించాలని కోరారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో, గుంటూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే స్పందన కూడా రద్దయినట్లు ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్, నగర కమిషనర్ కీర్తి చేకూరి ఒక ప్రకటనలో తెలిపారు.

వాకర్స్‌కు ప్రవేశ రుసుం మినహాయింపు ఇవ్వాలి

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరిలోని ఎకో పార్క్‌లో అటవీ శాఖ త్వరలో ప్రవేశ రుసుం పెట్టనున్న నేపథ్యంలో ది మంగళగిరి వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావును ఆదివారం కలిశారు. ఎకో పార్క్ ప్రవేశ రుసుం నుంచి వాకర్స్‌కు మినహాయింపు ఇవ్వాలని వినతి పత్రం ఇచ్చారు. వీరిలో అసోసియేషన్ గౌరవాధ్యక్షులు మంచా విజయ మోహనరావు, అధ్యక్షుడు పుప్పాల కోటేశ్వరరావు, కార్యదర్శి వీశం వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి అంకం శ్రీనివాసరావు, కోశాధికారి గోలి బాలమోహన్ ఉన్నారు.

కబడ్డీ శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక వికాసం కలుగుతుందని పొన్నూరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు తోట రాంబాబు అన్నారు. గుంటూరు జిల్లా కబడ్డీ జట్టుకు పొన్నూరు పట్టణంలోని నిడుబ్రోలు జెడ్పి పాఠశాల మైదానంలో శిక్షణను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి జక్కా శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 23, 24, 25 తేదీల్లో నూజివీడులో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించే జట్టుకు శిక్షణిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కరీముల్లా, కోచ్ ఆర్మీ కెప్టెన్ షేక్ మహమ్మద్ రఫీ, వై.శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు.

8వ వార్డులో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి - మంగళగిరి : బాబాయి బాత్ రూమ్ మర్డర్ నుండి చంద్రబాబు అరెస్టు వరకు ఒక్కొక్క ఘటన జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని పాతాళంలోకి తొక్కే ఒక్కో యమపాసం కానున్నాయని టిడిపి పట్టణ అధ్యక్షులు డి.రాజు అన్నారు. 8వ వార్డులోని డాక్టర్ ఆంజనేయ కాలనీలో ఆదివారం 'బాబుతో నేను' ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. జి.దుర్గారావు, రియాజ్, జి.ధనుంజయ రావు, పెద్ద లక్ష్మయ్య పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.నేతాజి

25 నుండి సిపిఎం ప్రచార భేరి

ప్రజాశక్తి - పెదకాకాని రూరల్

సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 25 నుండి నవంబరు 15 వరకు ప్రచార భేరి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.నేతాజీ తెలిపారు. పెదకాకానిలోని సుందయ్య కాలనీలోని కార్యాలయంలో సిపిఎం మండల కమిటీ సమావేశం కోటిపల్లి సత్యనారాయణ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీల్లో కేంద్రంలోని బిజెపి అన్యాయం చేసిందని, పైగా విశాఖ ఉక్కును అమ్మేందుకు కుట్రలు చేస్తోందని విమర్శించారు. అమరావతిలోనే రాజధాని ఉంచాలన్నారు. నాణ్యమైన విద్య, వైద్యం, తాగునీరు, భూమిలేని వ్యవసాయ కూలీలు, కౌలు రైతులకు రెండెకరాల భూమి, ప్రతి ఒక్కరికీ పక్కా గృహం, అసైన్డ్ భూములపై హక్కు, కోనేరు రంగా రావు కమిటీ సిఫార్సులు అమలు తదితర డిమాండ్లతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. పేదల నివాసాలకు పట్టాలు, మౌలిక వసతులు, అసంఘటిత కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని, సంక్షేమ చట్టం కాంట్రాక్ట్ కార్మికుల రెగ్యులర్ రేషన్, ప్రభుత్వం ఉద్యోగులు మహిళల రక్షణ కల్పించాలని కోరారు. మద్యపాన నిషేధం అమలు చేయాలన్నారు. ఈ అంశాలపై ప్రజలను చైతన్యవంతం చేసేందుకు ప్రచారం చేపట్టామని, 15వ తేదీన విజయవాడలో బహిరంగ సభ ఉంటుందని వివరించారు. సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి ఎన్.శివాజీ, నాయకులు శ్రీనివాసరావు, సత్య నారాయణ, బాబురావు, శివయ్య, సాంబయ్య పాల్గొన్నారు.

25న వాహనాల వేలం

ప్రజాశక్తి-రెంటచింతల

ఈ నెల 25న స్థానిక పోలీస్ స్టేషన్లో ఉన్న వివిధ రకాల వాహనాలను బహిరంగంగా వేలం వేయనున్నట్లు ఎస్సై శామ్యూల్ రాజీవ్ కుమార్ తెలిపారు. అక్రమంగా మద్యం సరఫరా చేసుకుంటున్నసమయంలో పట్టుబడిన వాహనాలను వేలం వేస్తామన్నారు ద్విచక్ర వాహనాలతో పాటు కారు కూడా ఉందన్నారు ఆసక్తి కలవారు స్టేషన్ లో సంప్రదించాలని చెప్పారు.

మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

ప్రజాశక్తి-పెదకూరపాడు

మండలంలోని 75 తాళ్లూరులో రేణుకమ్మ, పాటిబండ్ల గ్రామానికి చెందిన రాములు ఇరు వురు ఆదివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ వారి కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. పెదకూరపాడు మండల పార్టీ అధ్యక్షులు అర్తిమల్ల రమేష్ ద్వారా రెండు కుటుంబాల వారికి ఐదు వేల రూపాయలు చొప్పున వారి కుటుంబసభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో బెల్లంకొండ రాంగోపాల్ రావు , వడ్లమూడి అప్పారావు, ఏటుకూరి బ్రహ్మయ్య, గ్రామ నాయకులు జంగాల ప్రసాదు,జంగాల బాబు, కమలేష్,తాళ్లూరు ఏసోబు, ఏరువ బాలిరెడ్డి, నీసు రమేష్ పాడిబండ్ల రాజారత్నం, షేక్ మాబు, పాటిబండ్ల వెంగయ్య పాల్గొన్నారు

కంభంపాడులో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి-పెదకూరపాడు

మండలంలోని కంభపాడులో 'బాబుతో నేను 'ఇంటింటి ప్రచారాన్ని మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ ఆదివారం నిర్వహించారు. అనంతరం అర్తిమళ్ల సాంబశివరావు భౌతికకాయానికి శ్రీధర్ నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వెన్నా సాంబశివరెడ్డి, వెంకటకృష్ణ పాల్గొన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్, మండల పార్టీ అధ్యక్షుడు అర్తిమల్ల రమేష్ ఆధ్వర్యంలో మండలంలోని ముసాపురంలో పొంగళ్ళు నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ దాసరి కోటేశ్వర రావు, దాసరి రాంబాబు, గంట ప్రసాద్ పాల్గొన్నారు.

పల్నాడును కరువు జిల్లాగా ప్రకటించాలి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలో కరువు జిల్లాగా ప్రకటించాలని సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. నరసరావుపేట మండలం ఇక్కుర్తి గ్రామం పొలాలలను ఆదివారం ఆయన సందర్శించారు. పల్నాడు ప్రాంతంలో కరువు విలయ తాండవం ఆడుతుందని, సకాలంలో ఆరుతడిగి సాగునీరు అందక పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు వండి తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు. లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి బట్ట సాగు చేసిన పల్నాడు జిల్లా రైతులు సాగునీరు లేక పంటలు ఎండిపోయి తీవ్ర నష్టం వాటిల్లి రైతులు అప్పుల గోబీలో కూరుకుపోయే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక జిల్లాల్లో కరువు విలయ తాండవం చేస్తున్న రైతులు, ప్రజల గురించి సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆలోచించడం లేదని విమర్శించారు. తక్షణమే నష్టపోయిన రైతాంగానికి నష్ట పరిహారం ఇవ్వాలని లేని పక్షాన పెద్ద ఎత్తున పోరాటాల నిర్వహిస్తామని ఆయన అన్నారు. రైతు సంఘం నాయకులు ఉలవల్లపూడి రాము, ఎస్కే హుస్సేను, కాసా రాంబాబు, బూదాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

దసరా వేళ ధరలకు రెక్కలు

- నిత్యావసరాల ధరల పెంపు
- పేద, సామాన్య, మధ్య తరగతి ప్రజల గగ్గోలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పండగ వేళ డబాగా పెరిగి పోయాయి. దీంతో సామాన్య,పేదలు,మధ్య తరగతి వారికి మింగుడు పడక పండగ పూట పప్పన్నం కరువైందని చెబుతున్నారు. తనిత్యావసర వస్తువుల ధరలు కిలోకు రూ.20 నుంచి రూ.30 వరకు పెరిగిపోయాయి. దీంతో, పట్టణంలో పండగ వాతావరణం లేకపోవడంతో పేలంగా ఉంది. ఒక పక్క వర్షాలు లేక రైతుకు, ఇసుకతో సహా సిమెంట్, ఇనుము ఇతర గృహ నిర్మాణ సామాగ్రి రేట్లు విపరీతంగా పెరగటంతో భవ న నిర్మాణ రంగం కార్మికులకు, కూలీలకు పనులు లేక బిక్క మొహం వేస్తున్నారు. ప్రభుత్వం నుంచి పండగ తోఫాలు అందకపోతుండటంతో మరింత నిరుత్సాహ పడుతున్నారు. గతంలో రూ.70 నుంచి రూ.90 ఉన్న కంది పప్పును ప్రస్తుతం రూ.180 వరకు అమ్ముతున్నారు. మినపపప్పు కిలో రూ.95 నుంచి రూ.115కు, బెల్లం రూ.50-60 నుంచి రూ.75కు, శనక్కాయలురూ.130 ఉండగా ప్రస్తు తం రూ.150 రూపాయలకు పెరిగాయి.. కందిగుళ్ళు రూ.100 నుంచి రూ.120కు, నల్లపెసలు రూ.110 నుంచి రూ.125కు, చింతపండు రూ.190 నుంచి రూ.230కు ఇడ్లీరవ్వ రూ.35 నుంచి రూ.47కు, ఉల్లిపాయలు రూ.25 నుంచి ఏకంగా రూ.42కు పెంచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం పట్టించుకుని నిత్యావసరాల ధరలను అదుపు చేయాలని, రేషన్ డీలర్ల ద్వారా కనీసం 2 కిలోల పంచదార,3 కిలోల కంది పప్పు, 2 కిలోల నూనె, బెల్లం, 10 కిలోల బియ్యం ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.త

టిడ్కో లబ్ధిదారులకు తీవ్ర నష్టం

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎం. రాధాకృష్ణ

ప్రజాశక్తి-చిలకలూరిపేట

టిడ్కో గృహాల నిర్మాణ సమయం లో నాటి తెలుగు దేశం ప్రభుత్వం చేసిన కాలయాపన ద్వారా ఐదు సంవత్స రాలు, ప్రాథమిక సౌకర్యాల కల్పన కు అవసరమైన నిధులు సమకూర్చడంలో జరిగిన జాప్యం కారణంగా వైసిపి పాలనలో మరో ఐదేళ్ల కాలం వృథా కావడం వల్లే టిడ్కో గృహ సముదాయ లబ్ధి దారులకు తీవ్ర నష్టం జరిగిందని రా ష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి, చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎం రాధాకష్ణ ఆదివారం నాడు ఆరోపించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు లబ్ ్ధదారులు వయసు బ్యాంకు ఋణ నిబంధనలకు అనుగుణంగా లేకపోవడంతో బ్యాంకులు రుణాలు మంజూరు చేయడానికి నిరాకరిస్తున్నాయన్నారు. లబ్ధిదారులు అనర్హులు కావడానికి అధికార, ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు అనుసరించిన ప్రజా నిర్లక్ష్య విధానాలే ప్రధాన కారణమయ్యాయన్నారు. ఇంటి కోసం దరఖాస్తు చేసుకునే నాటికి లబ్ధిదారుల వయో పరిమితి నిబంధనలకు అనుగుణంగానే ఉందని, అందువలన వారిని అర్హులుగా గుర్తించి వారి వద్ద నుండి లబ్ధిదారుల వాటా ధనాన్ని ప్రభుత్వం స్వీకరించడం జరిగిందన్నారు. గృహాల మంజూరు తదుపరి జరిగిన జాప్యానికి లబ్ధిదారులు కారణం కాదని కేవలం ప్రభుత్వాల అలక్ష్యం,నిర్లక్ష్యాలే కారణమన్నారు. లబ్ధిదారుల వయసు 50 సంవత్సరాలు దాటినందున బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి నిరాకరిస్తున్నాయని తప్పు చేసింది పాలకులైతే శిక్ష లబ్దిదారులకు ఎలా విధిస్తారని ప్రశ్నించారు.

ఇప్పటికైనా పాలకులు కళ్ళు తెరిచి బ్యాంకర్లను ఒప్పించి వారికి రుణాలు ఇప్పించాలని, సొంత ఇంటి కలను నెర వేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం చేసి లబ్ధిదారులకు బ్యాంకు రుణాలు మంజూరు చేయించడం వారి గృహాలు వారికి అప్పగించడం తక్షణమే చేయాలని లేనిపక్షంలో లబ్ధి దారులతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఉద్యమిస్తుందని హెచ్చరించారు.

కీడాకోల చిత్ర యూనిట్ సందడి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రముఖ దర్శకుడు తరుణ్ భాస్కర్ హీరోగా నటిస్తూ నిర్మించిన కీడాకోలా చిత్రం నవంబర్ 3న రిలీజ్ కానున్న నేపథ్యంలో ప్రమోషన్‌లో భాగంగా బందర్ రోడ్‌లోని ఒక హోటల్‌లో చిత్ర యూనిట్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసింది. సమావేశంలో దర్శకుడు తరుణ్ భాస్కర్ మాట్లాడుతూ క్రైమ్ కామెడీ జోనర్‌తో ఈ సినిమాను నిర్మించినట్లు తెలిపారు. ఒక బాటిల్ చుట్టూ జరిగే సన్నివేశాలతో ఈ చిత్రాన్ని తీసినట్లు తెలిపారు. బాటిల్‌కు బొద్దింకకు ఈ కథతో సంబంధం ఏంటి అనేది సస్పెన్స్‌గా ఈ చిత్రం కొనసాగుతుందని తెలిపారు. ఈ చిత్రంలో ప్రముఖ కమెడియన్ బ్రహ్మానందం క్యారెక్టర్ ప్రేక్షకులకు కడుపుబ్బ నవ్విస్తూ సినిమాకి హైలెట్గా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ చిత్రం ద్వారా పలువురు కొత్త నటీనటులను వెండితెరకి పరిచయం చేస్తున్నామన్నారు. పెళ్లిచూపులు చిత్రాన్ని ప్రేక్షకులు ఎంతగానో ఆదరించాలని అలాగే ఈ చిత్రాన్ని కూడా ప్రేక్షకులు ఆదరించాలని ఆయన కోరారు. అనంతరం నటులు జీవన్, చైతన్య

మాట్లాడుతూ దర్శకుడు తరుణ్ భాస్కర్ ఈ చిత్రాన్ని ప్రేక్షకులు కడుపుబ్బ నవ్వుకోవాలని ఉద్దేశంతోనే కీడాకోలా చిత్రాన్ని నిర్మించాలని చెప్పారు. నవంబర్ 3న చిత్రం రిలీజ్ కాదని ప్రేక్షకులు ఈ చిత్రాన్ని ఆదరించాలని కోరారు. సినిమాను థియేటర్‌లోనే ప్రేక్షకులు చూడాలని సూచించారు. విలేకరుల సమావేశంలో నిర్మాత సాయి కష్ణ, నటులు రాగ్ మయూరి, రఘురాం తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మహిషాసుర మర్ధని అలంకారం

ప్రజాశక్తి-పెదకాకాని రూరల్

పెదకాకాని శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం నందు దసరా నవరాత్రుల సందర్భంగా శ్రీ భ్రమరాంబ అమ్మవారు శ్రీ మహిషాసుర మర్దిని అలంకారంలో ఆదివారం దర్శన మిచ్చినట్లు ఆలయ సహాయ కమిషనర్ ఎం శ్రీనివాస్ రెడ్డి, పాలకమండలి చైర్మన్ అమ్మిశెట్టి శివ శంకరరావు తెలిపారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

కుంచనపల్లిలో పూజారి కన్నుమూత

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధి లోని కుంచనపల్లి గ్రామానికి చెందిన శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం పూజారి చివలూరి. శివరామ కృష్ణ శాస్త్రి (84) ఆదివారం తెల్లవారుజామున అనారోగ్యంతో కన్నుమూశారు. గత మూడు సంవత్సరాల కిందట తన భార్య చనిపోవడంతో, తన పెద్ద కుమారుడు వద్ద ఉంటూనే అర్చకులుగా కొనసాగుతున్నారు. గత 70 సంవత్సరాలుగా సుదీర్ఘ కాలం పాటు పూజారిగా పనిచేస్తున్న శివరామకష్ణ శాస్త్రి (కష్ణయ్య) చనిపోవడం పట్ల గ్రామస్తులు పలువురు ఆయన భౌతిక ఆయన సందర్శించి, సానుభూతి తెలిపారు. ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయ, సహకారాలు అందక పోయినప్పటికీ శివరామకృష్ణ శాస్త్రి గ్రామంలో అర్చకులుగానే కొనసాగారని పలువురు గ్రామస్తులు తెలిపారు.

కానరాని దసరా సందడి

ప్రజాశక్తి-తాడేపల్లి

ఈ ఏడాది దసరా సందడి కానరావడంలేదు. దసరా వచ్చిందయ్యో... సరదా తెచ్చిందయ్యో అని ఓ సినీ కవి పాట రాసిన దానికి అందుకు భిన్నంగా నేడు పరిస్థితి ఉంది. దసరా వచ్చిందమ్మో... ధరలు పెంచిదమ్మో అని పాట పాడుకోవాల్సి వస్తుందని ప్రజలు భావిస్తున్నారు. నూనెల ధరలు మండిపోతున్నాయి. పప్పుల ధరలు ఆకాశాన్ని చూస్తున్నాయి. చింతపండు రూ.200 దాటి చిటారు కొమ్మనెక్కింది. రూ.1200తో గ్యాస్ గుదిబండగా మారింది. దసరాకు సహజంగా జంతువులను బలి ఇచ్చి ఆ రోజు ఎక్కువ మంది మాంసాహారం తింటారు. మటన్ ధరలు రూ.800 దాటి పైకి ఎగబాకింది. చికెన్ ధరలు కూడా రూ.250 దాటి అదే దారిలో పయనిస్తుంది. దసరాకు ఇంటికి వచ్చిన కొత్త అల్లుళ్లకు బట్టలు కొనుగోలు చేద్దామన్నా అది కూడా అందనంత ఎత్తుకు వెళ్లిపోయాయి. పెరిగిన నిత్యావసర సరుకులతో పిండి వంటలు కూడా చేసుకోలేని దైన్య పరిస్థితి సామాన్య, పేద మధ్యతరగతి ప్రజల్లో ఉంది. ఈ మధ్య కాలంలో సినిమా వినోదం కూడా ఖరీదైపోయింది. విజయవాడ లాంటి నగరాల్లో సినిమాకు వెళ్తే ఒకరికి రూ.250 ఖర్చు అవుతుంది. ఇద్దరు పిల్లలు, భార్య భర్తలు వెళ్తే రూ.వెయ్యి వదిలించుకోవాల్సి వస్తుంది. టికెట్ ధరలతో పాటు తినుబండారాల రేట్లు కూడా మరింత ప్రియం అయ్యాయి. పిల్లలు తినే చిరు తిండ్లు దగ్గర నుంచి కూల్‌డ్రింక్స్ వరకు అన్ని ధరలు రెండింతలు వసూలు చేస్తున్నారు. డీజిల్, పెట్రోల్ ధరలు పెరగడంతో రవాణా ఛార్జీలు కూడా విపరీతంగా పెరిగాయి. వీటన్నంటి మధ్య దసరా పండుగ సరదా లేకుండా పోయింది.

వాచాతి పోరాట స్ఫూర్తితో సమస్యలపై ఉద్యమాలు

ఉండవల్లిలోని సుందరయ్య చౌక్ వద్ద మాట్లాడుతున్న శివశంకరరావు

ప్రజాశక్తి-తాడేపల్లి, తాడేపల్లి రూరల్

పేదల పక్షాన నిరంతరం పోరాడేది ఎర్ర జెండా మాత్రమేనని, తమిళనాడు రాష్ట్రంలోని ఆదివాసీ గ్రామం వాచాతి సంఘటనపై పోరాటం స్ఫూర్తితో దళిత, గిరిజనులు తమ సమస్యలపై ఉద్యమించాలని రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు అన్నారు. ప్రజాసంఘాలు, సిపిఎం పేదల పక్షాల నిలబడి జరిపిన పోరాటం ప్రజా విజయం ఆధించిందని చెప్పారు. వాచాపి పోరాటానికి మద్దతుగా ఉండవల్లి సుందరయ్య చౌక్‌లో ఆదివారం సమావేశం నిర్వహించారు. వడ్డేశ్వరంలోని రెండు ప్రాంతాల్లో విజయోత్సవాలను సిపిఎం నాయకులు నల్లపు కిషోర్‌బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా శివశంకరరావు మాట్లాడుతూ రాజ్యం నిరంకుశ దోపిడీకి అమాయకులైన ప్రజలు ఎలా బలవుతారో ఈ ఘటన నిరూపించిందన్నారు. అందులో భాగంగానే తమ ఆత్మగౌరవం కోసం ఎర్రజెండా ఇచ్చిన అండతో పట్టుదలగా సాహసోపేతంగా పోరాడిన తీరు అభినందించదగినదన్నారు. పేదల ఇళ్లల్లో 1992లో పోలీస్ బలగాలు, రెవెన్యూ ఉద్యోగులు కలిసి ఊరిని శ్మశాన వైరాగ్యంగా చేసిన తీరును వివరించారు. తినడానికి ఆహారం కూడా లేకుండా పెట్రోల్ చల్లారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అండతో రాజ్యం యొక్క క్రూరత్వాన్ని ఈ సంఘటన బయటపెట్టిందన్నారు. ఈ ఘటనలో మొత్త 90 మంది మహిళలు, 20 మంది పిల్లలు, 10 మంది పురుషులను బంధించి దొంగలుగా చిత్రీకరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజన మహిళలను లైంగిక దోపిడీ చేసి ఊరిని భయకంపితులను చేశారన్నారు. ఇటువంటి తరుణంలో సిపిఎం, ప్రజా సంఘాలు ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకుని హైకోర్టు వరకు వెళ్లి 215 మంది ప్రభుత్వ పోలీసు, రెవెన్యూ, అటవీ ఉద్యోగులకు శిక్ష పడే విధంగా ఇచ్చిన తీర్పు పోరాడే శక్తులను ఊపునిచ్చిందని చెప్పారు. ప్రస్తుతం దేశంలో మనువాద కార్పొరేట్ శక్తుల పాలన జరుగుతున్న కాలంలో కోర్టులు కూడా అందుకు అనుగుణంగానే తీర్పులు ఇస్తున్నాయని తెలిపారు. ఈ దశలో వాచాపి తీర్పు అభ్యుదయ శక్తులకు, పేదల తరుపున పోరాడే సంస్థలు, వ్యక్తులకు మంచి ఉత్సాహాన్నించ్చిందన్నారు. దళిత, బహుజనులు ఆలోచించి తమకు అండగా నిలబడే వారికి మద్దతిచ్చి మనువాదాన్ని దేశం నుంచి తరిమివేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి డి.వెంకటరెడ్డి మాట్లాడుతూ నేడు నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా మతోన్మాదాన్ని ప్రజలపై ప్రయోగిస్తుందని, అందులో భాగంగానే మణిపూర్ ఘటన సభ్య సమాజం తలదించుకునే విధంగా జరిగినా కూడా కేంద్ర ప్రభుత్వం స్పందించలేదని విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బూర్జువ, భూస్వామ్య పార్టీలకు వ్యతిరేకంగా పేదల పక్షాన నిలబడి ఎర్రజెండా పోరాడుతుందని చెప్పారు. కార్యక్రమంలో రైతు సంఘం రాజధాని డివిజన్ నాయకులు కె.ఈశ్వర రెడ్డి, బక్కిరెడ్డి, ఇ.రామారావు, పి.గాంధీ, కె.రమేష్, పి.కృష్ణ, వి.పున్నయ్య, పాపసాహెబ్, కె.సాంబశివరావు, కె.స్వాతి, ఎం.శ్యామ్, భ్రమరాంబ, బిబిజాన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

సాగర్ ఆయకట్టును కరువు ప్రాంతంగా ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘంజిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. రైతు సంఘం, కౌలు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెదనందిపాడులో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రం ధర్మపురి జిల్లాలో వాచాతి పోరాటాన్ని వివరించారు. ఆ స్ఫూర్తితో వ్యవసాయ రంగ సమస్యలపై పోరాటం కొనసాగించాలని అన్నారు. సాగర్ ఆయకట్టు పరిధిలోని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం వానలు లేక రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, సాగర్ నీరు కూడా విడుదల చేకకపోవడంతో పైర్లు దెబ్బతింటున్నాయని తెలిపారు. సంక్షోభంలో ఉన్న వ్యవసాయాన్ని ఆదుకోవడానికి ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పంటల భీమా పథకాన్ని ప్రభుత్వమే అమలు చేయాలని కోరారు. భూ యజమాని సంతకంతో సంబంధం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులను ఇవ్వాలని, పంట రుణాలు, ఇతర ప్రభుత్వ పథకాలు అందించాలని కోరారు. వర్షాభావ పరిస్థితుల వల్ల సోయా, చిక్కుడు పంట పూర్తిగా దెబ్బతిన్నదని, వీటిపై అధికారులు నష్ట అంచనాలు వేసి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌలురైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.శివనాగేశ్వరరావు, సిహెచ్.యానాదులు, రైతు సంఘం నాయకులు కె.వెంకట సుబ్బారావు, పి.శేషగిరిరావు, ఎం.రమణ, సిహెచ్.సురేంద్ర, బి.రవికుమార్ పాల్గొన్నారు.

పెదనందిపాడులో మాట్లాడుతున్న కంచుమాటి అజయ్‌కుమార్

మాట్లాడుతున్న డాక్టర్ నాగేశ్వరరావు

'హోమియో వైద్యంతో శాశ్వత పరిష్కారం'

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అరండల్‌పేటలోని అవగాహన కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ఆరోగ్య సభలో డాక్టర్ కోటపాటి నాగేశ్వరరావు హోమియో వైద్యంపై ప్రసంగించారు. నేడు హోమియో వైద్యంలో చాలా మార్పులు వచ్చాయని, కొన్ని రకాల వ్యాధులు అలోపతిలో కూడా చేయలేనివి ఈ హోమియో వైద్యంలో సాధ్యం అవుతుందన్నారు. వివిధ రకాల చర్మ వ్యాధులు, అలర్జీలు, తుమ్ములు, పులిపిర్లు, ఆనలు మొదలైన వ్యాధులకు హోమియోలో శాశ్వత పరిష్కారం ఉందన్నారు. హోమియో వైద్యం ప్రకృతికి అనుగుణంగా చేసే వైద్యం అని, ఈ వైద్య విధానంలో సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని, వ్యాధి మూలాలను తెలుసుకొని వైద్యం చేయటం వల్ల వ్యాధి నివారణ శాశ్వతంగా చేయగలగటం సాధ్యం అవుతుందని చెప్పారు. ఈ వైద్య విధానంలో రోగి తన రోగ లక్షణాలు ఎంత స్పష్టంగా తెలియజేయగలిగితే వైద్యుడు ఆ వ్యాధి నివారణ అంత సమర్థవంతంగా చేయగలడు అని అన్నారు. కొన్ని సందర్భాల్లో ఈ విధానంలో వ్యాధి నివారణకు ఎక్కువ సమయం పడుతుందని, రోగి సహనం పాటించాల్సిన అవసరం ఉంటుందన్నారు. హోమియో వైద్యం చాలా తక్కువ వ్యయం అవుతుందన్నారు. పోస్ట్ కోవిడ్ సైడ్ ఎఫెక్ట్స్‌కు, పోస్ట్ వ్యాక్సిన్ సైడ్ ఎఫెక్ట్స్‌కు హోమియోలో మంచి చికిత్సలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. హోమియో మందులు వేసుకున్నప్పుడు అరగంట ముందు, అరగంట తర్వాత ఆహారం ఏమీ తీసుకోకూడదని సూచించారు. సభకు టివి. సాయిరామ్ సమన్వయకర్తగా వ్యవహరించగా, అవగాహన సీనియర్ సభ్యులు ప్రొఫెసర్ రత్నారావు, ప్రసాదరావు, మల్లికార్జునరావు పాల్గొన్నారు.

బిజెపిని దేశవ్యాప్తంగా ఓడించాలి

ప్రజాశక్తి - మంగళగిరి

వచ్చే సంవత్సరం జరిగే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపిని దేశవ్యాప్తంగా ఓడించడానికి కృషి చేయాలని జనవిజ్ఞాన వేదిక వ్యవస్థాపకులు డాక్టర్ వి.బ్రహ్మారెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి మంగళగిరి పెన్షనర్స్ హాల్లో భారత్ బచావో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 'సనాతన ధర్మమా-సమధర్మమా' అంశంపై సమావేశం జరిగింది. కార్యక్రమానికి భారత బచావో జిల్లా అధ్యక్షులు బి.కోటేశ్వరరావు అధ్యక్ష వహించారు. బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ సనాతన ధర్మం కుల వ్యవస్థను, పెట్టుబడిదారీ వ్యవస్థను పెంచి పోషిస్తుందని అన్నారు. రాజ్యాంగ వ్యవస్థలపై నమ్మకం లేకుండా ఉంటుందని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ధ్వంసం చేసి మను సంస్కృతిని తేవడానికి కుట్ర పన్నుతోందన్నారు. వీటన్నిటికీ ఆర్ఎస్ఎస్ ప్రధాన కారణమని, దానికి అనుబంధం ఉన్న రాజకీయ పార్టీ బిజెపి అని ఆ పార్టీని రానున్న ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ మంగళగిరి శాఖ అధ్యక్షులు వి.గోపిరెడ్డి, భారత బచావో జిల్లా ఉపాధ్యక్షులు పి.సుబ్బారావు, ఎన్.బ్రహ్మయ్య, సీతా మహాలక్ష్మి, వి.ఆంజనేయులు, వి.సమతా పాల్గొన్నారు.

దసరా చంద్రన్న కానుకను అడ్డుకున్న పోలీసులు

పోలీసులతో మాట్లాడుతున్న మన్నవ మోహన్‌కృష్ణ

ప్రజాశక్తి - గుంటూరు సిటీ

దసరా పండుగను పురస్కరించుకొని మన్నవ మోహన కృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి నాయకులు మన్నవ మోహనకృష్ణ ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. గుజ్జనగుండ్లలో ఏర్పాటు చేసిన కార్యక్రమ ప్రాంగణాన్ని ఉదయం నుంచి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసు బలగాలు మొహరించి లబ్ధిదారులను, టిడిపి కార్యకర్తలను అక్కడినుండి పంపించారు. కార్యక్రమాన్ని ప్రారంభించడానికి అనుచరులతో కలిసి వచ్చిన మన్నవ మోహనకృష్ణను, అతని అనుచరులను కార్యక్రమ ప్రాంగణంలోకి రానీయకుండా పోలీసులు అడ్డుకున్నారు. కార్యక్రమం నిర్వహణకు సహకరించాలని మోహన్ కృష్ణ కోరగా అనుమతులు లేవంటూ పోలీసులు అంగీకరించలేదు. దీంతో నిర్వాహకులకు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. పర్మిషన్ కోసం డీఎస్పీ కార్యాలయాని సంప్రదించిన స్పందన లేదని మోహన్ కృష్ణ అన్నారు. ప్రతి సంవత్సరం పండగల సందర్భంగా ఇలా పేదలకు కానుకలు ఇస్తున్నామని, గతంలోనూ ట్రస్ట్ ద్వారా తాను సంక్రాంతి కానుక, క్రిస్మస్ కానుక, ఉగాది కానుక, రంజాన్ తోఫా కార్యక్రమాలను నిర్వహించానని చెప్పారు. ఈసారి దసరా చంద్రన్న కనుక ఇవ్వనివ్వకుండా ఎందుకు అడ్డపడుతున్నారని ప్రశ్నించారు. రాజకీయ ఒత్తిళ్లతో పేదల కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకోవడం దారుణమని, పరిమితి సంఖ్యలోనే పాసులు ఇచ్చి, బారికేడ్లు పెట్టి, అనుభవం వున్న వాలంటీర్స్‌ని పెట్టి, ప్రజలకు ఇబ్బంది లేకుండా ఒక ప్రైవేట్ స్థలంలోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా ఎందుకు అనుమతించటం లేదు అని అడిగారు. పేదవాడికి రాష్ట్రంలో పట్టెడు సాయం చేయడం పెద్ద నేరంలా పోలీస్ వ్యవస్థ పని చేస్తోందని విమర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్యకర్తలు నినాదాలు చేశారు.

వాకింగ్ ట్రాక్ నిర్మాణం చేపట్టాలి

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక వల్లూరితోటలోని లేబర్ వెల్ఫేర్ సెంటర్ స్థలాన్ని పరిశుభ్రం చేసి, ఆ ప్రాంత ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని సిపిఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి కోరారు. ఆదివారం వెల్ఫేర్ సెంటర్ స్థలాన్ని సిపిఐ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా కోట మాల్యాద్రి మాట్లాడుతూ మొత్తం 14.80 ఎకరాల స్థలంలో గత ప్రభుత్వ హయాంలో 6 ఎకరాలు గవర్నమెంట్ హాస్పిటల్‌కు కేటాయించారని, ఈ స్థలంలో వెంటనే హాస్పిటల్ నిర్మాణం చేపట్టి ఆ ప్రాంత ప్రజలకు వైద్యసేవలు అందుబాటులోకి తేవాలని కోరారు. మిగతా స్థలంలో ప్రజల సౌకర్యార్థం వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలన్నారు. వృథాగా ఉన్న పిచ్చి మొక్కలతో అడవిని తలపిస్తున్న ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని, విష సర్పాలు, క్రిమికీటకాలు అక్కడ నివశిస్తున్న ఇళ్లలోకి రావటంతో ఆ ప్రాంతంలో నివశించటం కష్టంగా మారిందని చెప్పారు. వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి రూ.10 లక్షలు కేటాయించినా ఇంత వరకూ పనులు చేపట్లలేదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి వాకింగ్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆర్.అంజిబాబు, శశి, ఎస్.కె.రసూల్, బాలాజీ పాల్గొన్నారు.

హాస్పిటల్‌ను ప్రారంభిస్తున్న మంత్రి అంబటి రాంబాబు తదితరులు

విజయశ్రీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

ప్రజాశక్తి - గుంటూరు సిటీ

నగరంలోని ఇన్నర్ రింగ్‌రోడ్డులో అధునాతన పద్ధతిలో ఐదు అంతస్తుల భవనంలో విజయశ్రీ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యేలు ఎం.సుచరిత, ఎం.గిరిధర్, కె.వెంకట రోశయ్య, గుంటూరు మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు, మాజీ ఎమ్మెల్యేలు కొమ్మాలపాటి శ్రీధర్, వై.వి.ఆంజనేయులు, ఏటూకూరు మాజీ సర్పంచ్ ఉగ్గిరాల సీతారామయ్య హాజరయ్యారు. మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ అధునాతన పద్ధతిలో అన్ని విభాగాలకు సూపర్ స్పెషాలిటీ డాక్టర్ల బృందంతో గుంటూరు ఇన్నర్ రింగు రోడ్డులో విజయశ్రీ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం అభినందనీయమన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో శతాబ్ధ కాలంగా గుంటూరుకు వైద్యరంగంలో ఎంతో పేరుప్రఖ్యాతులు ఉన్నాయని అన్నారు. ప్రముఖ శస్త్రచికిత్స వైద్యనిపుణులు డాక్టర్ ఎం.ప్రసన్న కుమార్ పాలంకి నాయకత్వంలో అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ డాక్టర్ల బృందంతో విజయశ్రీ హాస్పిటల్ ఏర్పాటు చేయడం సంతోషదాయకం అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలని ఆయన హాస్పిటల్ నిర్వాహకులను కోరారు. మద్దాలి గిరిధర్ మాట్లాడతూ విజయశ్రీ హాస్పిటల్ ద్వారా రోగులకు ఉత్తమ సేవలు అందించాలని హాస్పిటల్ యాజమాన్యాన్ని కోరారు. ఎమ్మెల్యే రోశయ్య మాట్లాడుతూ నాణ్యమైన వైద్యసేవలు అందించి మంచి గుర్తింపు పొందాలని అభిలషించారు. మేయర్ మనోహర్ మాట్లాడుతూ వైద్యానికి మరో పేరుగా ఈ ఆసుపత్రి ప్రజల మన్ననలు పొందాలని అన్నారు. వివిధ విభాగాల్లో నిపుణులైన సూపర్ స్పెషాలిటీ డాక్టర్ల కలయికతో విజయశ్రీ హాస్పిటల్ ఏర్పడిందని, పేద, మధ్యతరగతి వర్గాలకూ అందుబాటులో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తామని ఆస్పత్రి ఎమ్‌డి డాక్టర్ ప్రసన్న కుమార్, సిఇఒ కందుల గౌతమి చెప్పారు.

కనీస వేతనాల అమలుకు చర్యలు

- అసంఘటిత రంగ కార్మికుల గుర్తింపు
- ఈ-శ్రమ పోర్టల్‌లో 17 లక్షల మంది నమోదు
- ప్రజాశక్తితో కార్మికశాఖ జాయింట్ కమిషనర్ శ్రీనివాస్‌కుమార్

కార్మికులకు ప్రభుత్వం నిర్ధేశించిన కనీస వేతనాల అమలుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్టు కార్మిక శాఖ జాయింట్ కమిషనర్ ఎస్.శ్రీనివాస్‌కుమార్ తెలిపారు. ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు ఒకసారి కనీస వేతనాలను నిర్ధారిస్తుందన్నారు. ఈ మేరకు అక్టోబరు ఒకటి నుంచి మార్చి 31 వరకు అమలు చేయాల్సిన వేతనాలపై కార్మికశాఖ కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వుల అమలుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాల పరిధిలో కార్మికుల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలను ఆయన వివరించారు.

ప్రభుత్వం జారీచేసిన కనీస వేతనాల వివరాలు?

కార్మిక శాఖ పరిధిలో ఉండే దుకాణాలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, ఫ్యాక్టరీల్లో పనిచేసే ఉద్యోగులు, కార్మికులకు కనీస వేతనాలను నిర్ధారిస్తూ ప్రభుత్వం అన్ని జిల్లాల కార్మిక శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ప్రతి ఆరు నెలలకు ఒకసారి స్వల్ప పెరుగుదలలో కనీస వేతనాలను నిర్ధారిస్తారు. కార్మిక శాఖ కమిషనర్ జారీచేసిన ఉత్తర్వులు ప్రకారం కనీస వేతనాల్లో కనిష్టం రూ.11,405 ఉండగా, గరిష్టంగా రూ.13,062 మాత్రమే ఉన్నాయి. జోన్-1 లో రాష్ట్రంలో అన్ని మున్సిపల్ కార్పొరేషన్లు, గ్రేడ్1 మునిసిపాల్టీలు, జోన్-2లో గ్రేడ్2 మున్సిపాల్టీలు, నగర పంచాయతీలు ఉంటాయి. కనీస వేతనాల అమలు చేయకపోతే సంబంధిత వ్యాపార సంస్థలపై చర్యలు తీసుకుంటాం.

ఈ-శ్రమలో ఎంత మంది నమోదయ్యారు?

కేంద్ర ప్రభుత్వం అసంఘటిత రంగ కార్మికులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించేందుకు 'ఈ-శ్రమ' పోర్టల్‌ను ప్రారంభించింది. గుంటూరు జోనల్ పరిధిలోని మూడు ఉమ్మడి జిల్లాల్లో 17 లక్షల మంది తమ పేర్లు నమోదు చేసుకున్నారు. రూ.15 వేలు ఆదాయం లోపు కలిగిన వారు ఎవరైనా నమోదు చేసుకోవచ్చు. ఇఎస్ఐ, పిఎఫ్ వర్తించని ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవచ్చు. ఈ పోర్టల్‌లో నమోదు చేసుకున్న వారు ఎప్పుడైనా ప్రమాదంలో మృతి చెందితే రూ.2 లక్షలు సాయం అందుతుంది. ఏ ప్రాంతంలో అయినా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. అసంఘటిత రంగ కార్మికులు ఎంత మంది ఉన్నారనే అంశంపైనే సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు వీరి వివరాలు సేకరిస్తున్నారు. ఇంకా చాలా మంది ఉన్నారు. నమోదు ప్రక్రియ కొనసాగుతోంది. స్థానికంగా ఉన్న సచివాలయాలు, కార్మికశాఖ కార్యాలయాల్లో ఎవరైనా నమోదు చేసుకోవచ్చు.

వీరికి ఎటువంటి సంక్షేమ పథకాలు అందిస్తారు?

అసంఘటితరంగ కార్మికులు ఈ-శ్రమ కింద నమోదు చేసుకుంటే వారు ఏ ప్రాంతానికి వలస వెళ్లి అక్కడ రేషన్ ఇస్తారు. ఒన్ నేషన్ - ఒన్ రేషన్ విధానం ద్వారా ఎక్కడైనా రేషన్ కార్డు కూడా పొందవచ్చు. జాతీయ ఆహార భద్రత చట్టం ద్వారా ఆయా పథకాల్లో చేరవచ్చు.

బాలకార్మికుల నివారణ ఎలా ఉంది?

బాలకార్మికులను నిరోధించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. మహిళా శిశు సంక్షేమ శాఖ, పోలీసు శాఖల సహకారంతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నాం. 14 ఏళ్ల లోపు వారిని దుకాణాల్లో పెట్టుకోకూడదు. 18 ఏళ్లలోపు వారిని కర్మాగారాలు, ఫ్యాక్టరీల్లోనూ పెట్టుకోకూడదు. పాఠశాలల నుంచి వెళ్లి పోయిన వారిని గుర్తించేందుకు వాలంటీర్ల సహకారంతో ప్రధానోపాధ్యాయులు కృషి చేస్తున్నారు. దుకాణాలు, వ్యాపార సంస్థల్లో ఉంటే వీరిని గుర్తించి వారి సంరక్షణ బాధ్యతను శిశుసంక్షేమ శాఖకు అప్పగిస్తున్నాం. పాఠశాలలకు తిరిగి వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నాం.

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

భవన నిర్మాణ కార్మికుల క్లైమ్స్‌ను పరిష్కరించాలి

మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి-గుంటూరు

భవన నిర్మాణ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న క్లైయిమ్స్‌ను వెంటనే విడుదల చేయాలని భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి డి.లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు.ఆదివారం స్థానిక సంజీవయ్య నగర్ హైస్కూల్ వద్ద జరిగిన గుంటూరు భవన నిర్మాణ కార్మిక సంఘం తూర్పు కమిటీ మహాసభలో ఆయన మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులు పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డును ప్రభుత్వం నీరుగారుస్తోందన్నారు. సంక్షేమ బోర్డులోని కార్మికుల డబ్బులను మిగులు పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఇతర అవసరాలను వినియోగించటం సరికాదన్నారు. బోర్డు ద్వారా రావలసిన క్లైమ్స్ కోసం అర్జీదారులు ఎదురుచూస్తున్నారని, తక్షణమే విడుదల చేయాలని కోరారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలను అన్ని రాజకీయ పార్టీలు తమ అజెండాలో పెట్టాలన్నారు. సిఐటియు తూర్పు కమిటీ ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల ఉపాధి తగ్గటానికి ప్రభుత్వ విధానాలే కారణమన్నారు. సిమెంటు, ఇనుము, కంకర, ఇసుక ధరలు నిర్మాణదారులకు అందుబాటులో లేకపోవడంతో నిర్మాణదారులు ఆచితూచి వ్యవహరిస్తున్నాని చెప్పారు. డిసెంబర్ నుండి రాష్ట్ర రాజధాని విశాఖపట్నంకు మారుస్తామని ప్రభుత్వం ప్రకటించటంతో అమరావతి రాజధాని ప్రాంతంలో బిల్డర్లు నిర్మాణాలు చేపట్టడానికి ముందుకు రావడం లేదన్నారు. దీంతో కార్మికుల ఉపాధి మరింత తగ్గిందన్నారు. మరోవైపు ఉపాధి అవకాశాలు లేని భవన నిర్మాణ కార్మికుల్ని ఆదుకోవటానికి ఎలాంటి చర్యలూ తీసుకోవట్లేదని, సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. ఈ నేపథ్యంలో కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని సంక్షేమ బోర్డును రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. మహాసభకు తూర్పు కమిటీ అధ్యక్షులు పి.దీవెనరావు అధ్యక్షత వహించగా సిఐటియు తూర్పు, పశ్చిమ కమిటీల అధ్యక్షులు టి.రాధా, బి.సత్యనారాయణ ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎస్.కె బాషా, భవన నిర్మాణ కార్మిక సంఘం పశ్చిమ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎస్.కె. ఖాసీం వలి, సిఐటియు తూర్పు కమిటీ ఉపాధ్యక్షులు టి.శ్రీనివాసరావు ప్రసంగించారు. తొలుత సంఘం జెండాను సీనియర్ నాయకులు నక్క మస్తానరావు, సత్యనారాయణ, గాబ్రియల్ ఆవిష్కరించారు. ప్రజానాట్యమండలి నాయకులు జి.లూథర్‌పాల్ గేయాలు ఆలపించారు. అనంతరం 15 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా మైల ముత్యాలరావు, పచ్చిగొర్ల దీవెనరావు, కోశాధికారిగా తాడిబోయిన శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షులుగా కె.శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సీతయ్య, సారథి, బుజ్జి, మల్లేశ్వరరావు, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

శిక్షణకు హాజరైన కేడెట్లు

ఆర్‌విఆర్‌లో ఎన్‌సిసి శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

ఎన్‌సిసి శిక్షణ విద్యార్థుల దేశభక్తికి, సామాజిక సేవా నిరతికి నిదర్శనం అని కల్నల్ నీరజ్‌కుమార్ అన్నారు. 10-ఆంధ్ర గరల్స్ బెటాలియన్ ఎన్‌సిసి ఆధ్వర్యంలో వారంరోజులపాటు జరగనున్న ఎటిసి-5 క్యాంపు శిక్షణ చౌడవరంలోని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజిలో ఆదివారం ప్రారంభమైంది. శిక్షణకు గుంటూరు జోన్ పరిధిలోని 706 మంది కేడెట్లు పాల్గొంటున్నట్లు నీరజన్‌కుమార్ తెలిపారు. ఇందులో ఫైరింగ్, డ్రిల్, టగ్ ఆఫ్ వార్, వాలీబాల్, అథ్లెటిక్స్, రన్నింగ్, క్రీడా, సాంస్కృతిక విభాగాల్లో శిక్షణ అందచేస్తూ, దేశరక్షణపై అవగాహన కల్పిస్తామని చెప్పారు. బి, సి సర్టిఫికెట్ల సాధనకు ఈ శిక్షణా తరగతులు దోహదపడతాయన్నారు. శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జనవరి 26న ఢిల్లీలో జరిగే రిపబ్లిక్‌డే పెరేడ్‌లో పాల్గొనే అవకాశం లభిస్తుందని తెలిపారు. శిక్షణకు వసతి, సౌకర్యాలు కల్పించిన కళాశాల యాజమాన్యానికి కల్నల్ నీరజ్, ఎన్‌సిసి అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల్ని దేశభక్తి, సామాజిక సేవ కలిగిన పౌరులుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన శిక్షణను అందించేందుకు తమ కళాశాల వేదిక కావటం ఆనందదాయకం అని కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ కొండబోలు కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ క్యాంపు కమాండర్ కల్నల్ రెజిత్ ముకుందన్, క్యాంపు ఎస్.ఎం.సుబేదార్ పాణ్యం రఫీ, కళాశాల ఎన్‌సిసి లెఫ్టినెంట్ డాక్టర్ తారాచంద్ పాల్గొన్నారు.